

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు తప్పిన ప్రమాదం**

2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 26 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 84 | పేజీలు : 12 | వెల : 5/-



## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో మానిన శతాబ్దాల నాటి గాయాలు
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ లో ప్రధాని మోడీ



**అయోధ్య :**
భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను

మిగతా 2వ పేజీలో..



## ఈ సారైనా సారొస్తారా?

- ప్రజల్లోకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాకపై చర్చ
- జూబ్లీహిల్స్ ప్రచారానికి వస్తారనుకున్నా నిరాశే
- పంచాయతీ ఎలక్షన్లకైనా బాస్ బయటకొచ్చేనా?
- వస్తే.. డ్యామేజ్ ఎవరికి? అడ్వాంటేజ్ ఎవరికి?

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు వస్తారనే దానిపై జోరుగా చర్చ జరుగుతోంది. మొన్న జరిగిన జూబీహిల్స్ ఉప ఎన్నిక సమయం లోనూ ఆయన ప్రచారానికి వస్తారని ఊహాగానాలు వినిపించినా అదేమి జరగలేదు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం అధినేత ప్రజాక్షేత్రంలోకి వస్తారా? లేదా?

మిగతా 2వ పేజీలో..

## ఎన్నికల పల్లెకీ!

### మోగిన పంచాయతీ ఎన్నికల నగారా



- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- ఈ నెల 25 నుంచే అమల్లోకి ఎన్నికల కోడ్
- ఎస్ఈసీ కుముదిని వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు

మిగతా 2వ పేజీలో..

## సమ్మిట్‌కు సమాయత్తం

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2025
- ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో

మిగతా 2వ పేజీలో..

## విలువైన భూములు ఖితం కాంగ్రెస్!

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న సిఎం రేవంత్
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు




### విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్

- ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలి
- ప్రతి విద్యార్థి దీనిని తిప్పి కొట్టేలా సాగాలి
- విద్యార్థి నాయకులతో కెటిఆర్

2 లో..

**హైదరాబాద్ - నీలగిరివార్త :**
సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ

మిగతా 2వ పేజీలో..

## పెరగనున్న హైదరాబార్డర్!

### జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

- ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలు జిహెచ్ఎంసిలో పరిధిలోకి
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్
- రామగుండంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం, మంత్రి శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో

మిగతా 2వ పేజీలో..

## జిహెచ్ఎంసి మీటింగ్‌లో గందరగోళం

- వందేమాతరం గీతానికి అవమానం
- సీట్లలోంచి లేవని.. ఎంఐఎం సభ్యులు
- బిజెపి అభ్యంతరంతో తీవ్ర వాదోపవాదాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మంగళవారం తీవ్ర గందర గోళం నెలకొంది. వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో మజ్లిస్ కార్పొరేటర్లు కుర్చీలో నుంచి లేవలేదు. దీంతో బీజేపీ

మిగతా 2వ పేజీలో..



## కొత్త లేబర్ కోడ్‌తో జర్నలిస్టులకు మేలు

- అన్ని రంగాల జర్నలిస్టులకు ఇందులో చోటు
- వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సంజయ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల కారణంగా వర్కింగ్ జర్నలిస్టుల నిర్వచనం మారిపోయిందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు సంజయ్ కుమార్ ఉపాధ్యాయ అన్నారు. ఇప్పటి వరకు కేవలం ప్రింట్ మీడియా జర్నలిస్టులు మాత్రమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టం కింద ఉన్నారని, ఇప్పుడు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియాలో పని చేసే వారంతా జర్నలిస్టుల సంక్షేమ చట్టం పరిధిలోకి, కార్మిక భద్రతా వలయంలోకి వచ్చారన్నారు. ఈ బృహత్తర నిర్ణయంలో వర్కింగ్

మిగతా 2వ పేజీలో..



### ఢాకాకు హసీనా!

- అప్పగింతకు భారత్ అంగీకారం
- ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

2 లో..



2 లో..

### చెక్‌డ్యామ్‌లు కూలడంపై అనుమానం

- లోతైన దర్యాప్తు జరిపించాలన్న బండి
- సిఎం రేవంత్ రెడ్డికి లేఖ



### శాలిబండ ఎలక్ట్రానిక్స్ షాపు దగ్ధం

- అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2 లో..

## ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

- మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలుగా ఏర్పాటు
- కేబినేట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకారం



**అమరావతి- నీలగిరివార్త :**
ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా ఈ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన

మిగతా 2వ పేజీలో..

## ఇసుక మాఫియా పనే

- చెక్‌డ్యామ్ కూలిన సంఘటనపై మాజీమంత్రి హరీశ్‌రావు ధ్వజం
- గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ బృందం



**పెద్దపల్లి - నీలగిరివార్త :**
కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్యకృత్యంగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు.గుంపుల వద్ద చెక్‌డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు.తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే..

మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త

బుధవారం
26- 11- 2025

## చెక్‌డ్యామ్‌లు కూలడంపై అనుమానం

**లోతైన దర్యాప్తు జరిపించాలన్న బండి**



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వీటిపై విచారణ జరగాలని అన్నారు. ఎందుకు ఇలా జరుగుతున్నాయో తేల్చాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల- గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పాలనతో కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లేనని అన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైందని బండి ప్రశ్నించారు. ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు తప్పిన ప్రమాదం



**వేములవాడ- నీలగిరివార్త :** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అది కుంగింది. ఈ ఘటనతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు.. ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

## ఢాకాకు హసీనా అప్పగింత!

**ఢాకా :** తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌ను తమకు అప్పగించాలని కోరుతు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ పంపింది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది సర్వత్రా ఆసక్తిగా మారింది. ప్రపంచదేశాలు కూడా దీనిపై ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ విదేశాంగ శాఖ సలహాదారు తౌహిద్ హుస్సేన్ వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. హసీనా పదవీకాలంలో అనేక మంది రాజకీయ కార్యకర్తలు, విమర్శకులు అదృశ్యమయ్యారనే కేసులో బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసిటి) ఆమెకు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు అమలులో భాగంగా భారత్‌కు బంగ్లాదేశ్ ఈ లేఖ పంపినట్లు హుస్సేన్ తెలిపారు. తీర్పు వివ రాలు ఉన్న లేఖను భారత్‌కు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ లేఖపై న్యూఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించాల్సి ఉంది.

## శాలిబండ ఎలక్ట్రానిక్స్ షాపు దగ్ధం

**హైదరాబాద్- నీలగిరివార్త :** శాలిబండ గోమతి ఎలక్ట్రానిక్స్‌లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంపై మొగల్‌పురా పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మణికంఠను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కారు డ్రైవర్ సంచలన విషయాలు బయటపెట్టారు. రాత్రి 10:30 గంటలకు ఏదో పెద్ద బ్లాస్ట్ అయినట్టుగా ఒక్కసారిగా శబ్దం వినిపించిందని.. శబ్దం రావడంతో తన కారు పల్టీ కొట్టిందని తెలిపారు. కారుకు సంబంధించిన గ్లాస్ మొత్తం కూడా ధ్వంసం అయిపోయిందన్నారు. కార్‌లో తాను ఒక్కడినే ఉన్నానని.. కార్ ముందు అద్దాలను పగలగొట్టి బయటపడినట్లు తెలిపారు. కారు నుంచి బయటకు వచ్చిన వెంటనే పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. కారులో సీఎన్జీ సిలిండర్ ఏమి పేలలేదని స్పష్టం చేశారు.

## కొత్త లేబర్ కోడ్‌తో జర్నలిస్టులకు మేలు

మొదటిపేజీ తరువాయి..

జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా పాత్ర కూడా ఉండడం తమ యూనియన్‌కు గర్వకారణమని తెలి పారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలం గాణ అధ్యక్షుడు రాణా ప్రతాప్ రజ్జాభయ్యా, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్‌తో కలిసి సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ చట్టాలు అమలులోకి రావడానికి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తూ వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో డబ్ల్యూజేఐ దీర్ఘకాల పోరాటం ఫలించినట్లయిందన్నారు. ఈ నిర్ణయంతో ప్రింట్ జర్నలిస్టులతో పాటూ డిజిటల్ మీడియా, టెలివిజన్, రేడియో జర్నలిస్టులూ అనేక ప్రయోజనాలు పొందుతారని తెలిపారు.కొత్త కార్మిక చట్టాలను వర్కింగ్ జర్నలిస్టుల కోణంలో స్వాగతిస్తున్నప్పటికీ.. పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ప్రభుత్వం నెరవేర్చాల్సిన బాధ్యతను మాత్రం ఎత్తిచూపుతామని సంజయ్ కుమార్ ఉపాధ్యాయ అన్నారు.

## ఇసుక మాఫియా పనే

మొదటిపేజీ తరువాయి..

ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈ రోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చవేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిందని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు.

# విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్

- ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలి
- ప్రతి విద్యార్థి దీనిని తిప్పి కొట్టేలా సాగాలి
- విద్యార్థి విభాగం నాయకులతో కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తన నివాసంలో విద్యార్థి విభాగం నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశంచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ విద్యా రంగానికి స్వర్ణ యుగం తీసుకువచ్చారని, గురుకుల విద్యా సంస్థలు, రెసిడెన్షియల్ కాలేజీల ఏర్పాటుతో లక్షల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని గుర్తు చేశారు. గత పదేళ్లలో విద్యా రంగంలో అద్భుతమైన



ప్రగతి జరిగితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను పూర్తిగా నీరుగారుస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. 'గత పదేళ్లలో ఏమీ జరగలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారానికి తెరతీసింది. వారి అబద్ధాలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వచ్చే నెల నుంచి పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. వేలాది మంది విద్యార్థులను సమీకరించి, ప్రతి నియోజక వర్గ కేంద్రంలోనూ భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో కల్తీ ఆహారం మొదలుకొని, విద్యార్థుల ఆత్మహత్యల వరకు అనేక విషాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యార్థి విభాగం చేపట్టిన 'గురుకుల బాట'తో ప్రభుత్వంలో కొంత చలనం వచ్చినప్పటికీ, అది కేవలం కాంగ్రెస్ నాయకుల నటనగానే మిగిలిపోయిందన్నారు. గురుకులాల దుస్థితిపై మరోసారి ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి సోషల్ మీడియా ఖాతా ఉండాలని, సమకాలీన రాజకీయాలపై యువత గట్టిగా స్పందించాలని కేటీఆర్ సూచించారు. 'విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ఎండగట్టాలి.. అని పిలుపునిచ్చారు.

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం



చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు.

## విలువైన భూములు ఖతం కాంగ్రెస్!

మొదటిపేజీ తరువాయి..

తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు.తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు.తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

# పెరగనున్న హైదరాబార్డర్!

మొదటిపేజీ తరువాయి..

విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## ఈ సారైనా సారొస్తారా?

మొదటిపేజీ తరువాయి..

అనేది ఉత్కంఠ రేపుతోంది.

### 2027 ఏప్రిల్ తర్వాతనే వస్తారా?

ప్రజాక్షేత్రానికి దూరంగా ఉన్నప్పటికీ పార్టీ నాయకులకు కేసీఆర్ ఎప్పటి కప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుసరించాల్సిన వ్యూహాలను కేటీఆర్, హరీశ్ రావుకు సలహాలు ఇస్తున్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే కేసీఆర్ ప్రత్యక్షంగా లేని లోటును పార్టీ శ్రేణులు ఎదుర్కొంటున్నాయని దాంతో ఆయన ఒక్కసారైనా ప్రజల్లోకి రావాలనే అభిప్రాయాలు సొంతపార్టీలోనే వ్యక్తం అవుతున్నాయి. కేసీఆర్ మాత్రం వచ్చే ఏడాది కూడా ప్రజల్లోకి వచ్చే అవకాశం లేదని ప్రచారం గుప్పుమంటోంది. 2027 ఏప్రిల్ తర్వాతే ఆయన ప్రజల్లోకి రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

### డ్యామేజ్ ఎవరికి? అడ్వాంటేజ్ ఎవరికి?

కేసీఆర్ ప్రజాక్షేత్రానికి దూరంగా ఉండటం కాంగ్రెస్ పార్టీకి అదనపు అడ్వంటేజ్ అనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అధికారం ఉంటేనే కేసీఆర్ ప్రజల గురించి ఆలోచిస్తారని లేదంటే ప్రజల సమస్యలను కూడా పట్టించుకోరనే నెరెటివ్ ను ఇప్పటికే అధికార కాంగ్రెస్ క్రియేట్ చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు జోష్ లో ఉన్న హస్తం పార్టీ అదే ఊపుతో స్థానిక సంస్థల ఎన్నికలకు సై అంటోంది. ఈ ఎలక్షన్స్ లో సత్తా చాటితే ఇక రాష్ట్ర రాజకీయాల్లో తమకు తిరిగుండదనేది రేవంత్ రెడ్డి అంచనాతో ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. దీంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ప్రకారం మరో ఏడాది కాలం కేసీఆర్ పూర్తిగా ప్రజా క్షేత్రానికి దూరంగా ఉంటే అది గులాబీ పార్టీకి ఏ రకంగా డ్యామేజ్ చేస్తుంది కాంగ్రెస్ పార్టీకి ఏ మేరకు అడ్వాంటేజ్ గా మారుతుంది అనేది కాలమే సమాధానం చెప్పనుంది.

## ఎన్నికల పల్లెకీ!

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## సమ్మిట్‌కు సమాయత్తం

మొదటిపేజీ తరువాయి..

పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

## ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు

మొదటిపేజీ తరువాయి..

అనంతరం మార్పులు చేర్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్య సాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పా టుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు.

## జిహెచ్ఎంసి మీటింగ్‌లో గందరగోళం

మొదటిపేజీ తరువాయి..

కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వందేమాతర గీతం పాడితేనే దేశంలో ఉండాలంటూ వారు బిగ్గరగా నినాదాలు చేశారు. దాంతో బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఇరు పార్టీల కార్పొరేటర్లు.. ఈ సమావేశంలో టేబుల్స్ ఎక్కి హంగామా చేశారు. దాంతో మార్షల్స్ రంగంలోకి దిగి.. వారిని బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. సభ సజావుగా జరిగేలా సహకరించాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఈ రెండు పార్టీల కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు జరుగుతున్న జీహెచ్ఎంసీ పాలక మండలి తుది సమావేశం. మరో రెండున్నర నెలల్లో ప్రస్తుత పాలక వర్గం గడువు ముగియనుంది. ఈ సమావేశంలో 95 ప్రశ్నలు, 45 అజెండ అంశాలపై చర్చించాల్సి ఉంది. ఈ తుది సమావేశానికి జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతోపాటు సిటీలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందై రభస మొదలైంది. పారిశ్రామిక వాడల భూములను అమ్మేలా రూపొందించిన పాలసీని రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
బుధవారం
26.11.2025

# మోగిన ఎన్నికల నగారా!
# నేటి నుంచే అమల్లోకి ఎన్నికల కోడ్!

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

డిసెంబరు 3 నుండి నామినేషన్లు తీసుకుని,17 పోలింగ్ నిర్వహణ

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో నేటి(మంగళవారం) నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని రాష్ట్రఎన్నికల కమీషన్ వెల్లడించింది.3 విడతల్లో ఈ ఎన్నికలు జరగనుండగా మొదటి విడతకు నవంబర్ 27 నుండి నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. దీనికి డిసెంబర్ 11న పోలింగ్ జరగనుంది. రెండవ విడతకు నవంబర్ 30 నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ ఎన్నికకు డిసెంబర్ 14న పోలింగ్ నిర్వహిస్తారు. మూడో విడతకు డిసెంబరు 3 నుండి నామినేషన్లు తీసుకుని,17 పోలింగ్ నిర్వహిస్తారు.




# జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహణ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో మంగళవారం మినీ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ అడిషనల్ ఎస్పీ డివి ఎంసి అధికారి, సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే ను విస్తృతంగా నిర్వహించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై ప్రచారం అవగాహన కార్యక్రమాలను పెంచాలని డివిఎంసి సభ్యులకు సూచించారు.. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల ప్రభావం చూపకుండా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ అన్నారు.జిల్లాలో యువత, విద్యార్థులు మదకద్రవ్యాల బారిన పడకుండా ఎక్సైజ్, పోలీస్, విద్య, సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. హై స్కూల్, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్ బృందాలు చురుగ్గా పనిచే యాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో గంజాయి మొక్కలు పండించకుండా అవగాహన కల్పించాలని , అలాగే అధికారులు నిఘా ఉంచాలని, జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా జరుగకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ దాడులను నిర్వహిస్తున్నామని, జిల్లా సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా ఉంచి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి చేయాలని అన్నారు.సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి. వెంకటేష్, సంబంధిత అధికారులు,తదితర పాల్గొన్నారు.

# బాలకృష్ణ సినిమా వేడుకకు చీఫ్ గెస్ట్ గా సీఎం రేవంత్ రెడ్డి

అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్

ఈ నెల 28న ఘనంగా జరగనున్న వేడుక

షూటింగ్ బిజీ వల్ల రాలేకపోతున్న అల్లు అర్జున్

డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల

డిసెంబర్ 4న ప్రీమియర్ షోలకు ప్లాన్ చేస్తున్న నిర్మాతలు

చెన్నూరిఅన్వేషి(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం అఖండ 2 డిసెంబర్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది. ఈ వేడుకను చాలా గ్రాండ్‌గా నిర్వహించేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను కూడా మరో అతిథిగా ఆహ్వానించినట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో ఈవెంట్‌కు రాలేకపోతున్నారని తెలిసింది. సినిమా విడుదలయ్యాక జరిగే సక్సెస్ మీట్‌లో బన్నీ పాల్గొనే అవకాశం ఉందని అంటున్నారు.భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ అచంట, గోపీ అచంట నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, 'జాజికాయ జాజికాయ' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు, డిసెంబర్ 4వ తేదీ రాత్రి నుంచే పెయిడ్ ప్రీమియర్ షోలు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం చిత్ర బృందం ఎదురుచూస్తోంది.



# బీసీల నిరసన సెగ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ అధ్వర్యంలో మంగళవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సకినాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్ లు మాట్లాడుతు జాతీయ నాయకుల పిలుపుమేరకు కేంద్ర రాష్ట్ర దిష్టిబొమ్మలను దహన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. డెబ్బై ఏళ్లుగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతూనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ రెండు ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని, జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు తగిన స్థానాలు కల్పించాలని, లేనిపక్షంలో బీసీల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రామచందర్, రామసాని శేఖర్, పేరు వేణుగోపాలరావు, గట్ల సారంగపాణి, దేవులపల్లి ప్రభాకర్, పారుపల్లి శివరామకృష్ణ, సాగర్, ఏదులాపురం రాజు, మడ్డి వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జమాల్పురి నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, మాడగొని శంకర్, పోలు కుమారస్వామి, చింతల రమేష్, మహేందర్, ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం పట్టణంలో సంబరాలు

రాజ్ ఠాకూర్ పట్టుదల ఫలించింది పట్టువదలని

విక్రమార్కుడిలా పోరాటం

రాష్ట్ర కేబినెట్ పవర్ ప్లాంట్‌కు గ్రీన్ సిగ్నల్

నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 25 :

రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రామగుండంలో నూతన పవర్ ప్లాంట్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల రామగుండం పట్టణంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ చారిత్రాత్మక నిర్ణయం కోసం పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తీర్మానం చేయించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై కృతజ్ఞతా వెల్లువ వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు పాలు అభిషేకం చేసి, బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీచేశారు. భారీ సంఖ్యలో ప్రజలు, నాయకులు పాల్గొని సంబరాలు నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ"భవిష్యత్తు కోసం దూరదృష్టితో తీసుకున్న ఈ నిర్ణయం రామగుండం ప్రాంతానికి వెలుగులు తెచ్చింది. చీకటిమయం అవుతున్న రామగుండానికి తిరిగి ప్రకాశం తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సేవలను ప్రజలు మాత్రమే కాదు రాబోయే తరాలు కూడా దేవుడిలా ఆరాధిస్తాయి" అని అన్నారు. అలాగే, "మా ప్రజా నాయకుడు చేసే పనులు తాత్కాలిక ప్రయోజనాల కోసం కాదు ం చిరస్థాయిగా నిలిచిపోయే అభివృద్ధి కోసం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక బి-థర్మల్ ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం అయిన వారికి శ్రీకాంత్ యాదవ్ పరామర్శ

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 25:

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన చిర్ర రాజయ్య ఇంట్లో గ్యాస్ సిలిండర్ అకస్మాత్తుగా పేలడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్న విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు ఈ క్లిష్ట సమయంలో బాధితులకు ధైర్యం చెప్పిన ఆయన ఈ విషాద ఘటనను తప్పకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తాను బాధితులకు న్యాయం జరిగేవరకు వారితో పాటే ఉంటాను అని భరోసా ఇచ్చారు తక్షణ సహాయక చర్యగా రాజయ్య కుటుంబానికి నిత్యావసర వంట సరుకులను అందించారు ఈ కార్యక్రమంలో వల్బాపూర్ మాజీ సర్పంచ్ అంబాల ప్రతాప్ ఆడెపు శ్రీవర్ధన్ కోడెం రమేష్ పోతిరెడ్డి బాబు ఉడుత సూర్యనారాయణ చేరాల రంజిత్ దాసరి సాయితేజతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహిళల సాధికారత కోసం కాంగ్రెస్ సంకల్పం

పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు

ఇందిరమ్మ చీరల పంపిణీ

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

నవంబర్ 25:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మహిళా సోదరీ మణులకు ఇందిరమ్మ చీరలను ఘనంగా పంపిణీ చేశారు మహిళల సంక్షేమం ఆర్థిక సామాజిక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ యొక్క అజెండా అని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మహిళల సాధికారతకు జిల్లా నియోజకవర్గ స్థాయిలో అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని వక్తలు అన్నారు ఐకెపి గ్రామైక్య సంఘాల అధ్యక్షులు సిఏలుతో పాటు మహిళా నాయకులు కొమ్మిడి కవిత పాములపర్తి రత్నకుమారి బోనగిరి రమ ఎలకటి అరుణ అల్లి శైలజ గడ్డం కోమలత కోరే కల్పన పైడిపల్లి సుమలత పాల్గొని చీరలను అందజేశారుఎల్కతుర్తి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్ ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్ మాజీ గ్రామ శాఖాధ్యక్షులు పాక రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు కడారి సురేందర్ పాల్గొన్నారు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల బక్కి శ్రీకాంత్ గొడిశాల వినయ్ గౌడ్ అంబాల నవ్య శనిగరపు సుకన్య అంబాల లక్ష్మి బొంకురి వానీశ్రీ అన్నపూర్ణతో పాటు అనేక



మంది ఎస్‌హెచ్‌జి సమూహాల మహిళలు హాజరయ్యారు హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహూ సాయి పవన్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎల్లప్పుడూ మహిళల సంక్షేమాన్ని ముందుకు పెట్టే నాయకులు ప్రతి ఇంటికి చేరేలా పథకాలు రూపొందించి గ్రామస్థాయి నాయకులతో కలిసి అమలుచేస్తున్నారు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలిపారు పార్టీ నాయకులు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు భవిష్యత్ తరాలకు బాటలు వేస్తాయని కొనియాడారు

# బి సి ఐక్య వేదిక కే.పి. హెచ్.బి అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

2026, 2027కు గా ను తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక కార్యవర్గ నియామాకం విస్తరణలో భాగంగా కే పీ హెచ్ బి కాలనీ తాతి వెంకటయ్య , వెంకటసుబ్బయ్య లను అధ్యక్ష కార్యదర్శులుగా నియమించి నియ మాక పత్రం లను అందజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. 2026, 2027 కుగాను కార్యవర్గ నిర్మాణ కార్యక్రమంలో పైన తెలిపిన వెంకటయ్య ని వెంకట సుబ్బయ్య ని కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక పత్రంలను ఇవ్వడం జరిగింది ముఖ్యంగా బీసీ ఉద్యమ ప్రస్థానంలోఉపాధ్యక్షులు, మొత్తం కార్య వర్గా న్ని నియమించుకొని బీసీలకు బహు జనులకు రాజ్యాధికారం వచ్చేవరకు అంద రితోపాటు పోరాటం ఉద్యమంలో పాల్గొ నాలని కార్యవర్గానికి ప్రతి దాంట్లో సహకరించాలని సూచించడం జరిగింది అధ్యక్ష కార్యదర్శుల నియమాకం రెండు సంవత్సరంల పాటు ఉంటుంది బీసీలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని సేవ చేస్తూ సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యులై అందరితో కలిసి పని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ సెక్రెటరీ బట్టు రాజు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గిరి చారి వెంకటయ్య వెంకటయ్య వెంకటసుబ్బయ్య పాల్గొన్న నియామక పత్రాలు అందజేయడం



జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్ అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు కార్యవర్గాలను నియమించుకొని సామాజిక న్యాయం విద్యా వైద్యం అన్నింట మనం ఎంతో మనకంత మన ఓటు మనమేసుకుని రాజ్యాధికారం సాధిద్దామని అన్ని సమ స్యలను పరిష్కరించుకుందామని పేదరిక నిర్మూలన సామాజిక న్యాయమే ముఖ్య ఘట్టమని ప్రసంగించడం జరిగింది.

# ఆర్కతల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన

## ఆర్క తల మాజీ సర్పంచ్ వడ్డే రాములు

నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. డ్వాక్రా గ్రూపు మహిళలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డే రాములు ఎంపిటిసి తలారి యాదయ్య మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి మాజీ సర్పంచ్ మద్దికుంట రాములు నవాబుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగపురం వెంకటరెడ్డి పులమద్ది రాములు మాజీ వార్డ్ మెంబర్ నాగిరెడ్డిపల్లి భాగయ్య మద్దికుంట వెంకటయ్య కొత్తగుళ్ల మల్లయ్య తలారి దేవయ్య సించటి నర్సింలు వడ్ల కాలప్ప డ్వాక్రా మహిళా శోభారాణి సి సి మమత గ్రామ అధ్యక్షురాలు మంజుల వివో నాగమణి కార్యదర్శి వసుంధర కోశాధికారి ఆధ్వర్యంలో చీరలు ఇవ్వడం జరిగింది



# తుర్కయంజాల్ లో ఘనంగా ప్రగ్మ ఆస్పత్రి ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 25):**

తుర్కయంజాల్ లో అత్యాధునిక సౌకర్యా లతో ఏర్పాటు చేసిన ప్రగ్మ ఆస్పత్రి ప్రారం భోత్సవం మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఆస్పత్రి చైర్మన్ డా.వంశీ మోహన్ తన కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆస్పత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా డా.వంశీమో హన్ మాట్లాడుతూ.. తుర్కయంజాల్ పరి ధిలో అత్యాధునిక సౌకర్యాలతో ఆస్పత్రి ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే తాను వనస్థలిపురం ఏరియాలో రెండు ఆసుపత్రులు విజ యవంతంగా నిర్వహిస్తున్నామని, అక్కడ ప్రజలు తమను బాగా ఆదరిస్తుండడంతో తమ సేవలను గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేయాలని ఉద్దేశంతో మూడవ బ్రాంచ్ ని తుర్కయంజాల్ లో ఏర్పాటు చేశామన్నారు. దీనిలో కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్ వంటి ముఖ్య విభాగాలను ఏర్పాటు చేశారు. అత్యవసర చికిత్సల కోసం 24 గంటల పాటు పనిచేసే ఐ.సి.యు. సౌకర్యం అందు బాటులో ఉందని, అధునాతన ఎం.ఆర్. ఐ., సి.టి. స్కాన్ యంత్రాలను ఇక్కడ ఏర్పాటు చేసామన్నారు.రోగుల సౌలభ్యం కోసం అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇక్కడ అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు,



నర్సులు, మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది బృందం ఇక్కడ సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యం అని డా.వంశీమోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్తాలో రాజేష్ గౌడ్ అద్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజా పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లినీలగిరి వార్త**



మియాపూర్ డివిజన్ మక్తా గ్రామంలో రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా మహొత్సవంలో, ప్రముఖ గురు స్వాములు అరుణ్ స్వామి, శివ భక్తులు టి కృష్ణ, కూకట్పల్లి బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఎంబిసి చైర్మెన్ జెరిపేటి జైపాల్ లతో శేరిలింగంపల్లి బిజెపి పార్టీ ఇంచార్జీ , బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. రవి కుమార్ యాదవ్ వారి తో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.స్వామి వారి ఆశీస్సులు శేరిలింగంపల్లి ప్రజలందరికీ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అయ్యప్ప మాలధారులు , భజన బృందం పాటలతో భ క్తులు తన్మయత్వం తో భక్తి పారవశ్య పాటల తో కార్యక్రమం కు హాజరైన అందరినీ ఆ స్వామి భక్త పారవశ్యంలో ముంచెత్తారు. ఈ కార్యక్రమం లో అతిరథ మహా రధులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.

# వికారాబాద్ జిల్లాలో బిఓసిడబ్ల్యూ అగాన సదస్సు కార్యక్రమం ప్రారంభం

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయం, వికారాబాద్ జిల్లా, ఐడిఓసి కలెక్టరేట్, వికారాబాద్ జిల్లా.వికారాబాద్ జిల్లాలో బి ఓ సి డబ్ల్యూ అవగాహన సదస్సుల కార్యక్రమం ప్రారంభం వికారాబాద్ జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భవన జ ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (టి బి ఓ సి డబ్ల్యూ డబ్ల్యూ బి) తరఫున 10 రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన సదస్సులు బి ఓ సి డబ్ల్యూ సామాజిక భద్రత పథకాలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్ గోడ పత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో.అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి వికారాబాద్ జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రీ. బి. వాల్యా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ యాద య్య అంకిత స్వచ్ఛంద సంస్థ . ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడు తూనిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పొందడానికి బి ఓ సి డబ్ల్యూ రిజిస్ట్రేషన్ రీన్యువల్ తప్పనిసరి అని, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు అందరూ నమో దు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**ప్రధాన సంక్షేమ పథకాలు :**

1.ప్రమాద మరణ సహాయం రూ ?10,00,000/-2.సహజ మరణ సహాయం రూ?2,00,000/-3.వైకల్య సహాయం-రూ?5 లక్షల వరకు.4.పెళ్లి కానుక - రూ 30,000/-5.పసూతి సహా యం రూ?30,000/-6.హాస్పిటలై జేషన్ రిలీఫ్ - నెలకు.4500/- గరిష్టంగా 3 నెలలు వరకు.7.నమోదు లేని కార్మికుల మరణాలకు ప్రత్యేక సహాయం ?.50,



000/-8.ఆయుష్మాన్ భారత్ ?5 లక్షలు వార్షికం.ఈ 10 రోజుల అవగాహన కార్యక్రమం లో (24-11-2025 నుండి 03-12-2025 వరకు) భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు అని కోరుచున్నారు.

**సంగ్రహం:**

బి ఓ సి డబ్ల్యూ కార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన ఈ 10 రోజుల అవ గాహన సదస్సులు, ప్రతి నిర్మాణ కూలీకి ప్రభుత్వ పథకాలు చేరేలా చేయడమే లక్ష్యం.జిల్లా కార్మిక శాఖ, యూనియన్లు, కాంట్రాక్టర్లు, స్థానిక సంస్థలు సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలియజేశారు.

# పదవి విరమణ అనివార్యం - జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాను జి.ఎం ఈ అండ్ ఎం ఓపెన్ క్యాస్ట్ ప్రాజెక్ట్స్ సూర్యనారాయణ రాజు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు సింగరేణికి సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి మరో ఐదు రోజుల్లో పదవీ విరమణ చెందుతున్న సూర్యనారాయణ సింగరేణికి అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి అనివార్యం అని పదవి విరమణ అనంతరం సూర్యనారాయణ రాజు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం లలితేంద్రప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ, డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, డీ.జీ ఎం ఎఫ్ అండ్ ఏ.ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, ఐ.ఈ.డి ఎస్.ఇ కిరణ్ కుమార్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.




# పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

## విధుల్లో అలసత్వం వద్దు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాలి .

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లోని (డిపిఓ) వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యా లయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ (బి సి ఆర్ బి), స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలు సుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాధ్య తగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు.అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్ లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖాపరమైన సమస్యలు గాని ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయా లన్నారు.అలాగే, జిల్లా పోలీస్ కార్యాల



యంలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ , తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ఆదివారం జిల్లా క్రీకెట్ జట్టు ఎంపిక - పైడిమల్ల నర్సింగ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గోల్డ్ కప్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతు హైదరాబాద్ కేంద్రంగా ప్రతి సంవత్సరం గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు మండల కేంద్రాల నుండి అండర్ 23 క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎంపికలు జరుగుతాయి అని ఎంపికైన జట్టు వివరాలు రాష్ట్ర కమిటీకి అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎలాంటి పైరవీలు ఉండబోవని క్రీడాకారుల సామర్థ్యం ఆధారంగా ఎంపిక చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్, అల్లం గౌతం, మేడి రాజేష్, బదాసు శ్రీనివాస్, మహమ్మద్ పాషా, సుద్దాల రాజ్ కుమార్, కలిల్, దాసరి ప్రకాష్, మద్దెల విజయ్, తిరుపతి పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎన్.బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ ప్లాంట్ విద్యుత్ సరఫరాలో వినియోగించని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలలో నిలువ చేసుకొని అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించనున్నట్లు మంగళవారం సింగరేణి భవన్ నుండి అధికారిక ప్రకటన విడుదల చేశారు. పునరుత్పాదక విద్యుత్తు పెంపుదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న విశేషమైన కృషిలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియాలో 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను ఇటీవల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన ప్రయోగాత్మక ప్లాంట్ అని దీనిని రెండు మూడు రోజుల్లో ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. బీ.ఈ.ఎస్ ఎస్ ఉపయోగాలను తెలుపుతు రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్ కు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి అని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటికే ఏరియాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని సమర్థంగా పనిచేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పెద్ద ఎత్తున సుమారు 250 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో మందమర్రి ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్ మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ తొలి అడుగుగా భావించవచ్చు అని అన్నారు. సుమారు 2.73 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ వలన సింగరేణి సంస్థ ఏడాదికి



సుమారుగా వినియోగించని 9.1 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటూ 70 లక్షల రూపాయల వరకు ఆదా చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో అనేక సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఉన్నప్పటికీ తొలిసారిగా బీ.ఈ.ఎస్.ఎస్ ఏర్పాటు చేసే అవకాశం తమకు కల్పించినందుకు సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సింగరేణి వ్యాప్తంగా అనువైన చోట్ల ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన కానుగుల ఆంజనేయులు మహేశ్వరీల కుమార్తె నిహశ్రీ పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం దేవరకొండ పట్టణ మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు 25 కేజీల బియ్యం పండ్లు బిస్కెట్లు అందించి కేకు కోసి వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు .ఈ సందర్భంగా కానుగుల ఆంజనేయులు మాట్లాడుతూ వృద్ధులు అనాధలు కారని వారిని ఆదరించి ఆదుకోవాలని తెలిపారు.




## బయో మైనింగ్ ప్లాంట్ ను పరిశీలించిన మున్సిపల్ జాయింట్ డైరెక్టర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పట్టణంలో స్వచ్ఛ భారత్ మిషన్,అమృత్ 2.0 లో భాగంగా బాలెంల డంపింగ్ యార్డ్ నందు నిర్వహిస్తున్న బయో మైనింగ్ పనులను పురపాలక పరిపాలన శాఖా జాయింట్ డైరెక్టర్ సిఎచ్. వేణుగోపాల్ రెడ్డి మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాల్టీ నిర్వహిస్తున్న బయో మైనింగ్ నిర్వహణ పనులను పరిశీలించి సంతృపి చెందారు, మున్సిపల్ కమీషనర్ సిఎచ్.హన్మంత రెడ్డి బయో మైనింగ్ నిర్వహిస్తున్న విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, యేనేపల్లి యాదగిరి ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.





## గొర్రెల కాపరి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గొర్రెల కాపరి సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించి 20,000 ఆర్థిక సాయం అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి చెందిన గొర్రెల కాపరి సుధాకర్ చనిపోగా 20,వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి, మాట్లాడుతూ బాధ్యత కుటుంబానికి చదువుకోడానికి పిల్లలకు నా వంతు సహాయ సహకారాలు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య,నిమ్మ విజయ్ రెడ్డి, వీరన్న పటేల్,తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి, చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్,రంగ రమేష్, నవీన్, రవి పటేల్,యూత్ నాయకులు,ఆబిద్,ఇమ్రాన్,బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## వల్బాపూర్‌లో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 25**

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన భార్య చిర్ర రజిత భర్త చిర్ర రాజయ్య గౌడ కులానికి సంబంధించిన వీరు కూలీ కార్మికులు వీరికి ఒక కుమారుడు అక్షయ్ కుమార్ 5వ తరగతి చదువుతున్నాడు మంగళవారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో గ్యాస్ సిలిండర్ ఆకస్మికంగా పేలిపోవడంతో ఇంట్లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇల్లు మొత్తం పూర్తిగా దగ్ధమై బూడిదైపోయింది ప్రమాదంలో ఇంట్లో దాచుకున్న నగదు రూ.5 లక్షలు అలాగే సుమారు 5 తులాల బంగారం సహా గృహోపకరణాలు మొత్తం కాలిపోయాయి. ఏళ్ల తరబడి కష్టపడి పొదుపు చేసిన ధనం, ఆస్తి ఒక్క క్షణంలో నాశనమైందని కుటుంబసభ్యులు కన్నీటి రోదనలతో విచారంలో మునిగారు ఇంటికి గోడలు పైకప్పు సామాన్లు పరికరాలు సహా మొత్తం కలిపి దాదాపు దాచుకున్న దానం మరియు బంగారం కాక రూ.15 లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది ఘటన తెలిసిన గ్రామస్తులు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పే విషయంలో ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా వారు వచ్చి మంటలను ఆర్పి వేయడంలో సహకరించారు స్థానిక అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నివేదిక సిద్ధం చేసే ప్రక్రియలో ఉన్నారు.



# దైవ సేవకులకు నూతన వస్త్రాల బహూకరణ

**చేసిన ప్రముఖ వ్యాపారవేత్త గండూరి కృపాకర్**
**రెవ. డా. యం. ప్రభుదాసు (బాప్టిస్ట్) కు ఘన సన్మానం**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పట్టణంలోని మన్నా చర్చ్ లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట నియోజకవర్గంలో పలు చర్చిలలో సేవ చేస్తున్న దైవ సేవకులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండూరి కుటుంబ సభ్యులము మా కుటుంబం రాజకీయాల్లో రాణిస్తూ వస్త్ర వ్యాపార రంగంలో ఉంటూ సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటామని మంగళ వారం నాడు మన్నా చర్చిలోని బిషప్ సాల్మన్ రాజ్ సమక్షంలో నియోజకవర్గ దైవ సేవకులకు వస్త్రాలు బహూకరించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సేవకులను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవ. డాక్టర్ యం. ప్రభుదాసు (బాప్టిస్ట్) సంఘ కాపరికి ఇటీవలే లైఫ్ టైం






అచ్చివ్మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా బిషప్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ. డా. జాన్ మార్క్, బిషప్ దుర్గం ప్రభాకర్,పాస్టర్స్ పెలోషిఫ్ పట్టణ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు జలగం జేమ్స్, జాటోత్ డేవిడ్ రాజ్, గుగులోత్ బాలాజీ నాయక్, ధరవత్ లాకు నాయక్,బొక్క ఏలీయా రాజు, యల్క ప్రభాకర్, గుంటూరు బాబురావు, గండమళ్ళ ప్రేమ్ కుమార్,పంది మార్క్,ఏర్పుల క్రిస్టఫర్, రెవ. డి. జాన్ ప్రకాష్,పాస్టర్ రాజు ఉటుకూరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తాం

**డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

నేరేడుగొమ్ము మండల కేంద్రం ఇంద్రావత్ తండా,చందంపేట మండలంలోని గాగిళ్ల పురం, చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి అనాజీపూర్ గ్రామాల డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ" చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి గృహం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామంలో 20 డబుల్ బెడ్ రూం. చింతపల్లి మండలంలోని అనాజీపూర్ గ్రామానికి 25 డబుల్ బెడ్ రూం. నేరేడుగొమ్ము మండల కేంద్రం మరియు ఇంద్రావత్ తండా కు 45 డబుల్ బెడ్ రూం. చందంపేట మండలంలోని గాగిళ్లపూర్ గ్రామానికి 25 డబుల్ బెడ్ రూం. పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్లు పథకం' అమలు చేసిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి ప్రతి ఏట 3,500 ఇండ్ల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం



లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, పిడి రాజ్ కుమార్, డి.ఎస్.పి శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల తహసీల్దార్ లు ,ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏలెన్ లోవెన్ వార్కంటిన్ 138 వ వార్షికోత్సవం వేడుకలు

**1918 వ సంవత్సరంలో ఎంబి హైస్కూల్ ప్రారంభం**
**ఉన్నతమైన స్థానంలో ఎంపీ హై స్కూల్ పూర్వ విద్యార్థులు**
**ప్రత్యేక స్మరిస్తూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్**

వెనుకబడ్డ ప్రాంతం గిరిజనులు నేనున్నా అంటూ పేద విద్యార్థులకు విద్యాదానం చేసిన గొప్ప మహోన్నత ఆదర్శమూర్తి... వారి సేవలను స్మరించుకుంటూ దేవరకొండ పట్టణంలో స్థానిక ఎంబీజాన్ చర్చి లో ఏలెన్ లోవెన్ వార్కంటిన్ 138 వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలో 1918 వ సంవత్సరంలో ఎంబి హై స్కూల్ ను ప్రారంభించి ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా విద్యను అందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు అని కొనియాడారు. ఆమె ప్రారంభించిన ఎంబి హై స్కూల్ విద్యను అభ్యసించిన వారు గొప్ప ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని వారిలో మన దేవరకొండ ప్రాంతానికి చెందిన ప్రస్తుత శాసనసభ్యులు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వారు సతీమణి జ్యోతి లు ఇదే పాఠశాలలో విద్యనభ్యసించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఐఏఎస్ ఏఎస్ డాక్టర్లు ఇంజనీర్లు మంచి ఉన్నతమైన స్థానాలలో ఉండి స్థిరపడ్డారని వారు తెలిపారు. అంతే కాకుండా దేవరకొండ పట్టణంలో పరిసర ప్రాంతాలకు ఎంబి హై స్కూల్ అంటే అందరికీ సుపరిచితమే కాకుండా దానికి ఒక గొప్ప చరిత్ర కలిగిన పాఠశాలగా ఇప్పటికీ దేవరకొండ చరిత్ర లో ప్రత్యేకమైన స్థానాన్ని చూరగొన్నది. అంతేకాకుండా ప్రతి ఏటా ఆమె జ్ఞాపకార్థంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం తో పాటు వారి జ్ఞాపకార్థంగా కూడా ఇలాంటి వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రెవరెండ్ పీజే జేన్స్, వైస్ చైర్మన్ డి.ఎస్ స్టీవెన్ సన్స్ సెక్రెటరీ ఐడి సోలె మెన్ రాజు అసిస్టెంట్ సెక్రెటరీ పాస్టర్ ఎండి సామ్సన్ ట్రెజరర్ ఎస్ డి జాన్ వ్యాకోపదేశం రెవరెండ్ కే వేణు పాస్టర్ ప్రత్యేక అతిధులు జాన్ దయాకర్ ఎస్ జె పీటర్ గంధం క్లీనిం విక్టోరియా కోనేరు ప్రభు ప్రసాద్ ప్రసన్నకుమార్ జాన్సన్ లయన్ డాక్టర్ పిజె సామ్సన్ తదితరులు పాల్గొన్నారు.




# కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం నమ్మకం ఆత్మవిశ్వాసం.**
**రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వానికి. కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వర్ధన్నపేట మున్సిపాలిటీలోనీ ఎమ్మెల్యే అధికార క్యాంప్ కార్యాలయ ఆవరణలో పర్వతగిరి, వర్ధన్నపేట, ఐనవోలు హసన్ పర్తి మండలాలకు చెందిన మహిళ సంఘాలకు ఇందిరమ్మ స్వయం సహాయక వడ్డీ లేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బ తిన్న కుటుంబాలకు నేడు రేషన్ బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహిళ లను ఆర్థికంగా నిలబెట్టడం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ, వాటికి వడ్డీ భారం లేకుండా ప్రభుత్వం తరఫునే వడ్డీలను చెల్లించడం కొనసాగుతోందని తెలిపారు. తాజాగా రూ.304 కోట్ల వడ్డీలను చెల్లించినట్టు పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకు గ్రామీణ సంఘాలకు రూ. 1,118 కోట్ల వడ్డీ రహిత రుణాలు చేరాయన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ఆడబిడ్డల ఆర్థిక భద్రత కోసం వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తూ, వారి అభివృద్ధికి దారితీసే పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. మహిళలపై వడ్డీల భారం లేకుండా ప్రభుత్వమే వాటిని భరిస్తోందని, మహిళల సాధికారతను శాశ్వతంగా నిలబెట్టే విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.గత ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందని, స్వయం సహాయక మహిళలు కష్టపడి పొదుపుగా పెట్టుకున్న అభయహస్తం నిధులను కూడా కాజేసిందని గుర్తు చేశారు. మహిళల కష్టాన్ని దోచుకున్న బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కే లేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు నిధులను



పారదర్శకంగా, సకాలంలో అందిస్తూ వారి ఆర్థిక శక్తిని మరింతగా పెంచే దిశగా కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, మహిళ తలుచుకుంటే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబం బాగుంటే గ్రామం బాగుంటుందని, గ్రామాలు బాగుంటే దేశం బాగుంటుందని, మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, సీఆర్డీఓ రాంరెడ్డి, సంబంధిత అధికారులు,మహిళ సంఘం సభ్యులు,ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**హనుమకొండలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 'మహా రైతు దీక్ష'**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వరంగల్ రైతు డిక్లరేషన్‌ను విస్మరించిందని నిరసిస్తూ, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు హనమకొండ, బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ వద్ద భారతీయ జనతా పార్టీ బిజెపి ఆధ్వర్యంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన మహా రైతు దీక్ష" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మీ నర్సయ్య హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రైతులకు ఎన్నో మాయ మాటలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అన్నదాతలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. ప్రభుత్వం ముందు బిజెపి ఉంచిన ప్రధాన డిమాండ్లు రుణమాఫీ ఇప్పటికీ రుణమాఫీ కాని అర్హులైన రైతులందరికీ వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీని ఏకకాలంలో చెల్లించాలి. రైతు భరోసా ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా, ఎకరాకు రూ. 15,000 చొప్పున రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. వరంగల్ రైతు డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'వరంగల్ రైతు డిక్లరేషన్'ను తక్షణమే అమలు చేయాలి. ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో 'ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనను వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలి. బోనస్: రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలి. నష్టపరిహారం అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30,000 చొప్పున నష్ట పరిహారం చెల్లించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు న్యాయం చేయకపోతే, రైతుల పక్షాన బిజెపి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. దీక్షలో పాల్గొన్న నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డా. రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ ధర్మారావు, మాజీ ఎంపీ శ్రీ సీతారాం నాయక్, నాయకులు రావు పద్మ రెడ్డి, డా. కాళి ప్రసాద్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు,



వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, కార్పొరేటర్ శ్రీమతి చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ గోలి మధుసూదన్ రెడ్డి, శ్రీ ముల్లాడి తిరుపతి రెడ్డి, శ్రీ జగన్ మోహన్ రెడ్డి, దొంతి దేవేందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి మహిళ పరకాల డైరీలో భాగస్వామ్యం కావాలి. మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పంపిణీ చేసిన. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇందిరా మహిళా శక్తి మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూడు దఫాలుగా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పుడు నాలుగో సారి ఇస్తున్నామన్నారు. ఏట 25 వేల కోట్లకు తగ్గకుండా, వడ్డే లేని రుణాలు ఇస్తూ ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన 3వేల500 కోట్ల వడ్డీ సొమ్మును ఎగవేసిందన్నారు. 4 విడుతలలో వడ్డీ లేని రుణాలు 14 కోట్లు పంపిణీ చేశామని,28880 మంది పరకాల నియోజకవర్గం మహిళలలు లబ్ధి పొందారున్నారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వం, మహిళల స్వావలంబనను



పెంపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

# బీసీలపై రాజకీయ వివక్షత దుర్మార్గం

**బిసిల రిజర్వేషన్ లను పట్టిష్టంగా అమలు చేయాలి**

**న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 25 :**

కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు హామీ ఇచ్చారన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున జీవో నెంబర్ 46 ప్రకారం బీసీలకు 22 శాతం అమలు అమలు చేయకుండా 11.7 శాతం అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. జీవో 46 ప్రకారం బీసీలకు 22శాతం రిజర్వేషన్ ను అమలు చేయకుండా 11.7శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దారుణం అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు బీసీ రిజర్వేషన్లపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు ఒక్క రిజర్వేషన్ కూడా ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ బిసి రిజర్వేషన్లపై పునర్ ఆలోచన చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీలకు 22 శాతం అమలయ్యేంతవరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు.




ఈ విలేకరుల సమావేశంలో బిసి జేఏసీ నాయకులు, పిట్టల నాగేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, పెరుగు వెంకటరమణ యాదవ్, కొలిచెలం గీత, చల్ల హనుమంతు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణ సొమ్ము ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 19.27కోట్ల రుణాలు పంపిణీ మధిర నియోజకవర్గంలో మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్**

**మధిర, నీలగిరి వార్త వంబర్ 25:**

మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరా గాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి



చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహా రావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేస్తూ మరణించిన కుటుంబాలకు

**ఆర్థిక సాయం అందించిన.కూరగాయల వర్తక సంఘం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ లో వ్యాపారం చేస్తూ మరణించిన వారి కుటుంబాలకు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రెసిడెంట్ జారతి శ్రీనివాస్, సెక్రటరీ గులాం సర్వర్ మున్న, కోశాధికారి మల్లూరీ బాబురావు, రాష్ట్ర నాయకులు మీసాల ప్రకాష్, బాష్పాక సదానందం, మజీద్ హైమద్ బాబా, కార్పొరేటర్ చింతాకుల అనిల్, సోమిశెట్టి ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ జారితి రమేష్ బాబు, కర్ర వెంకటేశ్వర్రావు, కాసర్ల రాజు, పర్ష వీరన్న , పరుష గోపి, జారతి వెంకటేశ్వర్లు, కారు హరినాథ్, బత్తుల నవీన్, సాతరాసి నాగరాజ్, యుగె యుగంధర్, పిన్న మల్లేశం, శీలం సత్యనారాయణ, బిజ్జా శ్రీహరి, పొక్కుల రజినీకాంత్, వంశీ బబ్బూరి నాగరాజ్, షేర్ల శ్రీధర్, కొండ హరి, బొత్తచందర్, షాబాద్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లికి 360 బ్యాలెట్ బాక్సులు

**ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా స్కూల్లో భద్రపరచిన అధికారులు**

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలానికి 360 బ్యాలెట్ బాక్సులు చేరాయి. మండల పంచాయతీ అధికారి శివ మంగళవారం ఈ బ్యాలెట్ బాక్సులను మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో పటిష్ఠ భద్రత మధ్య భద్రపరిచారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో, అధికారులు ముందస్తుగానే ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి ఈ చర్యలు తోడ్పడతాయి.



# ఉర్సు శ్రీ బిరన్న స్వామి దేవాలయానికి బీరువాను బహూకరించిన

**దాతలు చిదురాల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవున్నీ తమ కోరికలు నెరవేరాలని మొక్కుకున్న ఉర్సు ప్రతాప్ నగర్ ప్రాంతానికి చెందిన భక్తుడు చిదురాల నాగేశ్వరరావు తమ కోరికలు బీరన్న స్వామి దేవుడు నెరవేర్చినందున తన భార్య కీర్తిశేషులు చిదురాల రమాదేవి జ్ఞాపకార్థం 13వేల రూపాయల విలువగల ఇనుప బీరువాను దేవస్థాన కమిటీ చైర్మన్ మరుపల్ల రవి కి అప్పగించినారు భక్తులెవరైనా ఉర్సు బీ రన్న స్వామి దేవాలయమునకు వస్తు రూపేనా ఇచ్చినచో వారి పేరు వ్రాయబడుతుందని చైర్మన్ మరుపల్ల రవి తెలిపినారు దాత చిదురాల నాగేశ్వరరావును దేవాలయ కమిటీ చైర్మన్ మరుపల్ల రవి సత్కరించినారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మిర్యాల కుమారస్వామి, మండల ప్రమీల, మరుపల్ల గౌతం, దాత కుటుంబ సభ్యులు చిదురాల మనశ్రీ, చిదురాల విగ్నేష్ , బైరి వీరస్వామి, నాగమణి, అయ్యగారు బలబద్ర భాస్కర్ లు తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ రెండవ జోన్ సాగునీటి ప్రణాళిక ప్రకటించాలి

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 25:**



సాగర్ రెండవ జోన్ లో అధికారులు సాగునీటి ప్రణాళిక ప్రకటించాలనీ సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జున సాగర్ రెండో జోన్ పరిధిలోని ఖమ్మంజిల్లా ఆయకట్టు నీటి ప్రణాళిక ప్రకటించకపోవడంతో రైతుల్లో అయోమయం నెలకొందన్నారు. ఇప్పటికే వానాకాలం పంట కోతలు పూర్తికావొస్తున్నాయన్నీ ,,,యాసంగిపంట సాగు కు గాను అధికారులు నీటివిడుదలపై స్ప ష్టత ఇస్తే అందుకు అనుగుణంగా రైతులు నార్లు పోసుకుంటారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగర్ రెండోజోన్ ఆయకట్టులో సుమారు 2.55 లక్షల ఎకరాల్లో యాసంగి సాగుచేస్తుంటారు. ఈ సాగుకు 32టీఎంసీల నీరు అవసరం ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా రైతుల దీర్ఘకాల అభివృద్ధికి అత్యంత కీలకమైన సాగర్ రెండవ జోన్ సాగునీటి ప్రణాళికను ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా వెంటనే ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటి కి సరైన ప్రణాళిక లేకపోతే పంటలు నష్టపోతున్నాయనీ, వేలాది ఎకరాలు పాడుబడుతున్నాయనీ తెలిపారు. ప్రణాళిక అమలు అయితే ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో వ్యవసాయానికి కొత్త ఊపిరి వస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు రైతుల యొక్క సమస్యను దృష్టిలో పెట్టుకుని వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే పార్టీ ప్రజా ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు.

# అభ్యుదయ రచనలకు ఆహ్వానం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 25:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఒక ప్రత్యేక సావనీర్ ను విడుదల చేయనుంది. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం, ఉమ్మడి ఖమ్మం పోరాటాలు, గ్రామీణ నేపథ్యం, కళలు, సంస్కృతి, సాంప్రదాయాలకు సంబంధించి అభ్యుదయ విప్లవ కవితలను, పాటలను ఆహ్వానిస్తున్నది. డిసెంబర్ మొదటి వారంలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రపై కవి సమ్మేళనం కూడా నిర్వహించనున్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ ను సంప్రదించగలరు. రచనలను లెనిన్ శ్రీనివాస్ 9959852154కు పంపవచ్చునని కన్వీనింగ్ కమిటీ బాధ్యులు లెనిన్ శ్రీనివాస్, రౌతు రవి, కొంపల్లి రామయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు లు తెలిపారు.

# అడిషనల్ ఎస్పీ సదానందం గౌడ్ సతీమనికి

**మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆత్మీయులు ములుగు అడిషనల్ ఎస్పీ బొంగోని సదానందం గౌడ్ అన్నగారి సతీమణి బొంగోని వెంకటలక్ష్మి మంగళవారం రోజు ఉదయము పరమపదించారు. విషయం తెలియడంతో వారి హన్మకొండ లోని స్వగృహం నందు పార్థిహదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్. ఈ కార్యక్రమంలోతెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి జనార్ధన్ గౌడ్ మోకుదెబ్బ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, కంకటి సాగర్ గౌడ్, కక్కెర్ల మల్లికార్జున్ గౌడ్, యాదగిరి గౌడ్ జిల్లా గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాలా ల్లో పేరుకుపోయిన సిల్ట్ నుతొలగించాలి

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**హన్మకొండ పరిధి అంబేద్కర్ భవన్, పిస్తా హౌస్ ప్రాంతాల తో సిల్ట్ తొలగింపు పరిశీలన.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్ ను ఎప్పటికపుడు తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.మంగళవారం హన్మకొండ పరిధి అంబేద్కర్ భవన్, పిస్తా హౌస్ ప్రాంతాలలోని మురుగుకాలువల్లో జే సి బి యంత్రాల ద్వారా కొనసాగుతున్న సిల్ట్ తొలగింపు ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ నాల ల్లో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించాలని ఎక్కడ కూడా డ్రైన్ లు చెత్త చెదారంతో నిండి పోకుండా చూడాలని, ప్రధానం గా జంక్షన్ (కూడళ్లలో) ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికపుడు సిల్ట్ తొలగింపు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి .**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గీసుగొండ మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులు గ్రామ ప్రజలతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి పలు సమస్యలు తీసుకురాగా త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.చెప్పిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంచెలంచలుగా నెరవేరుస్తుందని బిఆర్ఎస్ గత ప్రతి సంవత్సరాల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని, అభివృద్ధి ముసుగులో దోచుకున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరవేయాలని అన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విద్యార్థుల నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు**

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనం చేసిన కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 25:**

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, మంచి ఆరోగ్యం ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని క్రిష్టాపురంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం ను కలెక్టర్ సందర్శించారు. పరిసరాలను తిరుగుతూ, పడకగదులు, బాత్ రూంలు, త్రాగునీరు, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఏలా ఉంటుంది, రుచిగా కూరలు పెడుతున్నారా, మెనూ ప్రకారం భోజనం, గుడ్డు, చికెన్ క్రరీ వడ్డిస్తున్నారా, పప్పు, సాంబారు నాణ్యంగా ఉంటున్నాయా అని కలెక్టర్ భోజనం చేస్తూ, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పదవ తరగతి గదిలో విద్యార్థులకు పరీక్షలకు సంసిద్ధంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం మునగాల కృష్ణాపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించాలని, నాణ్యతలో ఏలాంటి లోపం ఉండవద్దని అన్నారు. గురుకుల పాఠశాలలో అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి



పెడతారని వివరించారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. 10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎర్లీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఇవో దీక్షా రైనా, మధిర తహసీల్దారు రాంబాబు, హెడ్ మాస్టర్ రాములు, సైదులు, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం - విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

**నమ్మించి మోసం చేశారు**

**రెండు గదులు, ఇంటి స్థలంకొని 14 లక్షలు మోసపోయాం**

**విలేకర్ల సమావేశంలో బాధితుడు పావులూరి వెంకటేశ్వర్లు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 25 :**

ఖమ్మం నగరం మధురానగర్ 3వ లైన్లో ఎన్ఎస్పి కాలవకట్టపై మండే వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఎన్ఎస్పి స్థలాన్ని ఆక్రమించి డాక్యుమెంట్లు, ఫ్లాట్ నెంబర్ లేకుండా ఇండ్లు నిర్మించి విక్రయించేందుకు నమ్మించి 14 లక్షలు మోసం చేశారని పావులూరి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2005 లో 150 గజాల స్థలాన్ని 2-233/7 ఇంటి నెంబర్ పేరుతో 1032 గజాలు కుటుంబ సభ్యుల పేరుతో ఆక్రమించి తప్పుడు దృపత్రాలు సృష్టించి, ఇండ్లు కట్టించి అమ్మకానికి పెట్టి మండే వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులు అక్రమంగా సొమ్ము చేసుకుంటు న్నారని ఆరోపించాడు. అందులో భాగం గానే సర్వేనెంబర్ 412లో 168.81 గజాల స్థలంలో రెండు గదులు ఇల్లు నిర్మించి తన భార్య పేరుతో 2013లో 14 లక్షలకు అమ్మాడని వాపోయారు. ఎన్ఎస్పి అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారని అందులో నేను కొనుగోలు చేసిన ఇల్లు కూడా కూల్చివేసారని తెలిపారు. ఇట్టి విషయంపై మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని చెప్పారు. మండే వెంకటేశ్వర్లు అతని కుటుంబ సభ్యులు చేసే మోసాలను ప్రజలు గమనించి




ఎవ్వరూ కూడా అటువంటి ఇంటి స్థలాలు, ఇండ్లను కొనుగోలు చేసి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎన్ఎస్పి, మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్.. ఎన్ఎస్పి భూముల్లో అక్రమ నిర్మాణాలు, విక్రయాలపై విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో జాలాది రవి కుమార్ పాల్గొన్నారు.

# జల సంరక్షణలో జాతీయ సాయిలో అవార్డు రావడం అభినదనీయం

**ప్రభుత్వ అస్పత్రులలో నార్మల్ డెలివరీలను పెంచాలి.**

**ఆ దిశగా మహిళలను వైద్యులు ప్రోత్సహించాలి.ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించాలి.**

**వరంగల్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన డా. కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మనందరి ప్రధాన కర్తవ్యం పేద ప్రజలకు సేవ చేయడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు.వరంగల్ ఎంపీ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ లో జరిగిన 'దిశా' జిల్లా అభివృద్ధి సహకార మానిటరింగ్ కమిటీ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ పాల్గొన్నారు. ముందుగా జల సంరక్షణ కై వివిధ చర్యలని చేపట్టి కేంద్రం నుండి జిల్లా కి జల పురస్కారం వచ్చేలా కృషి చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని ఎంపీ, శాసనసభ్యులు అభినందించారు. అనంతరం జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్య, వైద్యం, ఆరోగ్యం, జాతీయ రహదారుల విభాగం, రోడ్ల భవనాలు, తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి ని క్షుణ్ణంగా సమీక్షించారు. కేంద్రం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు.కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ముఖ్యంగా వైద్య శాఖ అధికారుల పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో సాధారణ డెలివరీలు ఎందుకు జరగడం లేదని సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నించారు. గ్రామాలలో మహిళా గర్భధారణ జరిగినప్పటి నుండి ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణ చేస్తున్నప్పటికి డెలివరీ సమయానికి ఆపరేషన్ ఎందుకు చేయాల్సి వస్తుందని అన్నారు. సాధారణ డెలివరీలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా యంత్రాంగం కృషి తో నేడు అన్ని అంశాల్లో కేంద్ర, రాష్ట్ర స్థాయి లో దూసుకు పోతోందన్నారు.నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల ఫలాలు ప్రతీ గడప కి అందేలా అన్ని శాఖ ల అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారు.స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ఉపాధి హామీ పని దినాలుపెంచే విధంగా కేంద్రానికి




విజ్ఞప్తి చేయాలని సూచించారు.అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మండలానికి ఒక సోలార్ ప్లాంట్ జిల్లాలోని 12మండలాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో స్వయం సహాయక సంఘాలలోని కనీసం ఒక్కరికి రెండు గేదెలు లేదా నాలుగు ఆవులు పంపిణీ చేయాలని. దీని ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు.జనగామ జిల్లా పాల ఉత్పత్తికి అనువైన వాతావరణం ఉంటుందని తెలిపారు. మండల సమాఖ్యల ద్వారా పిండి వంటల కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. దింతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్ని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లాలో విద్యా శాఖను బలోపేతం చేసేందుకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. దిక్సూచి అనే కార్యక్రమాన్ని చేపట్టి.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు కేవలం విద్యలోనే కాక క్రీడల్లో, సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్ లో వారి కేరిర్ కి అవసరమయ్యే ప్రధాన అంశాల్లో ప్రతిరోజు దిక్సూచి అనే పిరియడ్ ద్వారా వారికి శిక్షణను అందిస్తున్నామన్నారు
స్పోకెన్ ఇంగ్లీష్ లో మెలుకువల పైన నెల రోజుల పాటు టీచర్ లకు ఆన్లైన్ లో శిక్షణ ఇప్పిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై హెల్త్ కార్డులను అందించి స్పెషల్ డ్రైవ్ ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అన్ని టెస్టుల నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పై వారి తల్లిదండ్రులకు ఒక భరోసా ఇస్తున్నామన్నారు రక్త హీనత ని అరికట్టెందుకు టీచర్ల ముందే పిల్లలుఅనేమియా టాబ్లెట్ వేసుకునేలాతగు ఏర్పాట్లుచేస్తున్నామన్నారు ఈసారి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయి లో జిల్లాను మొదటి స్థానం లో నిలబెట్టేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్తున్నామన్నారు ఈ సమావేశం లో డి ఆర్డీ వో వసంత, దిశా కమిటీ సభ్యులు మాధవి, వెంకటేష్, వివిధ శాఖ లకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు డిసిసి అధ్యక్ష పదవి పట్ల హర్షం

## ఉపముఖ్యమంత్రి భట్టికి కృతజ్ఞతలు

**తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిదిల నవంబర్ 25:**

తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి అడుగు అభినందనీయమని, ఖమ్మం డిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గానికి చెందిన నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించడం బీసీ వర్గాలకు గర్వకారణం అని, ముఖ్యంగా బీసీ వర్గాలకు రాజకీయ నాయకత్వంలో గౌరవప్రదమైన స్థానాలు కల్పించడం, భాగస్వామ్యం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... బీసీ వర్గాల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దూరదృష్టితో ఎన్ని అవాంతరాలేర్పడినప్పటికీ బీసీలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కల్పించడం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో




తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, బీసీ జెఏసి చీఫ్ అడ్వైజర్ చేకూరి చైతన్య, బీసీ నాయకులు యాదాల నాగేశ్వరావు, నంద్యాల నరసింహరావు, నరేందర్, శ్రీపతి రామనాథం, సూత్రపు రాంబాబు, మండల రాకేష్, రావులపాటి శ్రీనివాస రావు, సూత్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హంతకుల అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ధర్నా

**కలెక్టరేట్ ఎదుట పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట**
**న్యాయం చేయాలని పాతర్లపాడు మహిళల నినాదాలురాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారకముందే నిందితుల అరెస్ట్చేయాలి:సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతల డిమాండ్**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 25:

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్యా నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మంగళవారం చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మూడుగంటలకు పైగా ఈ ధర్నా ఏకబికిన సాగింది. ఈ ధర్నాకు బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు సైతం మద్దతు ప్రకటించాయి. హత్య జరిగి 26 రోజులవుతున్నా హంతకులను పట్టుకోవటంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చారు. రామారావు స్వగ్రామం పాతర్లపాడు నుంచి గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. హంతకులను వెంటనే అరెస్టు చేసి తమ గ్రామ మాజీ సర్పంచ్ రామారావు కుటుంబంతో పాటు తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఉపముఖ్య మంత్రి మల్లు భటి విక్రమార్క, ఆయన సతీమణి నందినికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న నేటి రోజుల్లోనూ పోలీ సులు, ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ పోలీసు కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. పోలీసుల భారీ మోహరింపుతో ఉద్రిక్తత కలెక్టరేట్ వద్ద ధర్నా విషయం తెలిసి పోలీసులను భారీగా మోహరించారు. నగరంలోని నాలుగు పోలీసుస్టేషన్‌లతో పాటు జిల్లా కేంద్రానికి సమీపంలోని రఘునాథపాలెం, తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్, చింతకాని, కొణిజర్ల, ముదిగొండ తదితర ప్రాంతాల నుంచి పోలీసులను భారీగా రప్పించారు. బారికేడ్‌లు అడ్డుగా పెట్టి కలెక్టరేట్‌లోకి ఎవరూ లేకుండా బందో బస్తు చేపట్టారు. నాయకులు శాంతియు తంగా ధర్నా చేపట్టాలని ముందు నుంచే సూచించటంతో కార్యకర్తలు సమయమనం పాటించారు. కలెక్టర్‌కు తమ సమస్య వివరించాలని అఖిలపక్ష నేతలు కదిలిన సమయంలో పోలీసులు ఒక్కసారిగా హడావుడి మొదలుపెట్టారు. దాంతో నిరసనకారుల్లో ఆందోళన మొదల్కె అడ్డుగా ఉన్న బారికేడ్‌లు, పోలీసు వలయాన్ని ఛేదించుకుని కలెక్టరేట్ గేట్ల వరకూ వెళ్లారు. లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. నాయకులు కూడా సమయమనం పాటించాలని కోరటంతో గేటు ఎదుటే బైఠాయించి నినాదాలు చేయటం,



కళాకారులతో గొంతు కలిపి రామారావుతో పాటు ఎర్రజెండా అమరుల త్యాగాలను స్మరిస్తూ గీతాలాపన చేశారు. ఉదయం 11.30 గంటలకు మొదల్కెన ధర్నా మధ్యాహ్నం 2.45 గంటల వరకూ సాగింది. అధికారపార్టీకి పోలీసులు గులాంగిరీ చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) నాయకున్ని హత్యచేస్తే ఆ పార్టీ నాయకులు అడక్కపోతే ఎవరడుగుతారని పోలీసు కమిషనర్ సునీల్‌దత్‌ను ప్రశ్నించారు. ఇదీ ముమ్మాటికీ రాజకీయ హత్య అంటే భయపెట్టే రీతిలో ఖమ్మం సీపీ వ్యవహారం ఉందన్నారు. రామారావుది పూర్తిగా రాజకీయ హత్య, కాంగ్రెస్ పార్టీ చేసిన హత్య ఇదని పునరుద్ఘాటించారు. సీపీ కాంగ్రెస్ పార్టీ నాయకునిలా వ్యవహరిస్తున్నారన్నారు. కలెక్టర్, సీపీ ఇలానే స్పందించకుండా...నిందితులను అరెస్టు చేయకుండా ఉంటే దీనిని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుచుతామని హెచ్చరించారు. పోలీసులు ఇలా పక్షపాతంగా.. .నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టం పట్ల గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పోలీసు విచారణ అత్యంత హాస్యాస్పదంగా సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. హంతకులను పట్టుకునే దిశగా కాకుండా పక్కదారి పట్టించే రీతిలో విచారణ సాగుతోందన్నారు. పోలీసులపై మల్లు భట్టివిక్రమార్క, ఆయన భార్య నందిని ఒత్తిడి పనిచేస్తోందన్నారు. మధిర నియోజకవర్గంలో జరుగుతున్న దురాఘతాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిసారించాలని భట్టి ఈ హత్యకు ఆయనే బాధ్యత వహించాలి...లేనిపక్షంలో ఇది మరింత ఉధృతరూపం దాల్చుతుందని హెచ్చరించారు. హంతకుల పట్టుకునే వరకూ ఆందోళనలు సాగుతాయని పేర్కొన్నారు.

ఇదీ రాజకీయ హత్యే : సీపీఐ, బీఆర్ఎస్, న్యూడెమోక్రసీ నేతలుసామినేని రామారావుది ముమ్మాటికీ రాజకీయ హత్యేనని, హత్యకేసులో నిందితులను తేల్చటంలో పోలీసుల వైఫల్యం కనిపిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకుని, హంతకులను శిక్షించకపోతే శాంత

# వరంగల్

## ఇల్లంద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పారదర్శకతను మండలంలోని ఇల్లంద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు. ఈ సందర్శనలో ధాన్యం సేకరణ ప్రగతి, రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, తూకం యంత్రాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, చెల్లింపు విధానాలపై అధికారులు కలెక్టర్‌కు వివరించారుఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శారద మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో పారదర్శకతను కచ్చితంగా పాటించాలని తెలిపారు.ధాన్యం రవాణాను వేగవంతం చేసి నిల్వ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. తదుపరి, రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారు కేంద్రంలో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీఎస్ ఓ కిష్టయ్య, డిఎం సీఎస్ సంధ్యారాణి వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పీసీసీ అధ్యక్షుని జిల్లా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన

**వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జాబితాలో వరంగల్ జిల్లా నుండి మహమ్మద్ అయూబ్ పేరు ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి మహేష్ కుమార్ గౌడ్ ని వరంగల్ జిల్లా మంత్రి తూర్పు శాసనసభ్యులు కొండ సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిష్టానం ఏదైతే



విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్ష పదవికి నియమించారో వారి యొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కై అహర్నిశలు కృషి చేస్తానని జిల్లాలోని ఎమ్మెల్యేలను,ఎమ్మెల్సీల, మేయర్, జిల్లా నాయకులతో అందర్నీ సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# బిసి జెఏసి ఆధ్వర్యంలో నర్సంపేటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దహనం

**పాల్గొన్న బీసీ జేఏసీ వరంగల్ జిల్లా ఛైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ .**
**బీసీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసి వైస్ ఛైర్మన్ కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం కార్యక్రమంలో బీసీ జేఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయకుండా సర్పంచ్ ల ఎన్నికలకు వెళ్లడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఏ ఎన్నికల నైనా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. జిఓ 46 తో బీసీ లను రాజకీయ సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జిఓ నెంబర్ 9 విడుదల చేసిన ప్రభుత్వంమే ఇప్పుడు జీవో నెంబర్ 46 ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసిందని జీవో నెంబర్ 46 ను రద్దు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై బీసీల పోరాటం ఆగదని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం తోనే ఆగమేఘాలతో జీవో నెంబర్ 46 తీసుకొచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం రెడ్లను సర్పంచులుగా చేయడానికి అగ్రకుల నాయకులు బీసీలను రాజకీయంగా అణచివేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసే సందర్భంలో రెండు పార్టీలు ఇప్పుడు మాట మార్చి బీసీలకు ద్రోహాన్ని తలపెడుతున్నాయని సర్పంచులను సైతం రాష్ట్రంలో అగ్రకులాలకే కట్ట పెట్టాలనే కుట్రతోనే 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న



బీసీలకు పోరాటాలు లేని కొత్త కాదని సాధించేవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను రద్దుచేసి రేపు జరగబోయే పార్లమెంటు శీతాకాల సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై పోరాడాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో భాగంగా బీసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారని అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, బిసి జేఏసీ వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు విద్యాసాగర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు దండు రాంబాబు ముదిరాజ్, కొలిపాక సుధాకర్, గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి, బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ మండల కన్వీనర్ సంఘాల శివ, బీసీ పవర్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సంగినేని లకన్ ముదిరాజ్, జిల్లా కోఆర్డినేటర్ సునీల్, బీసీ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరగాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హనుమకొండ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి జాప్యం జరగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి త్వరగా మిల్లులకు తరలించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు జానకిపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించి సంబంధిత రైతు లతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రా లకు వచ్చిన వివరాలను అదనపు కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు, సరిపోను గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వహణ, ఏర్పాట్లు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ తహసీల్దార్ గుత్తికొండ సదానందం, సివిల్ సప్లై డిటి భద్రు నాయక్, జిపిఓలు లోకనాథం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఉద్యమాల బలోపేతానికి డిసెంబర్ 9 ,10 తేదీల్లో జాతీయ సమావేశాలు

**ప్రచార పత్రాలను ఆవిష్కరించిన ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకత్వం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మోడీ ప్రభుత్వ వినాశకర విధానాలతో సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయ రంగాన్ని రైతులను కాపాడుకునేందుకు రైతాంగ ఐక్య ఉద్యమాలను నిర్మించాల్సిన తక్షణ ఆవశ్యకత ఏర్పడిందని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి అన్నారు. ఈ క్రమంలో అఖిలభారత రైతు సమాఖ్య ఏఐఏఎఫ్, జమ్మూరి కిసాన్ సభ జెకెఎస్ ఐక్యంగా ముందుకు సాగేందుకు డిసెంబర్ 9 ,10 తేదీల్లో రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో జరగనున్నాయని తెలిపారు. మంగళవారం అఖిలభారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన హైదరాబాదులోని ఓంకార్ భవన్ లో జరుగగా సమావేశంలో డిసెంబర్ 9 ,10 తేదీల్లో జరిగే జాతీయ సమావేశాల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు తమ స్వార్ధ పూరిత రాజకీయాల కోసం రైతులను కార్మికులను బలి పశువులను చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంటల ఉత్పత్తి ఖర్చులను విపరీతంగా పెంచి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించకుండా మార్కెట్లో దోచుకుంటున్న వ్యాపారులకు దళారులకు అండగా నిలుస్తున్నారని ఈ క్రమంలో పెట్టుబడుదారి కార్పొరేట్ అనుకూల చట్టాలను విధానాలను రూపకల్పన చేసి అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎన్నో పోరాటాలతో సాధించుకున్న చట్టాలను సైతం మార్చి వేస్తూ తమ దోపిడి విధానాలను అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో పెద్ద ఎత్తున ఉద్యమించిన రైతాంగానికి కేంద్రం



రాతపూర్వక హామీలు ఇచ్చిన ఆచరణలో విస్మరించి పరోక్షంగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలని అమలు చేస్తున్నారని అందులో భాగంగానే పత్తి మొక్కజొన్న దిగుమతులపై సుంకాలని ఎత్తివేసారని పత్తి కొనుగోళ్లలో అనేక ఆంక్షలు విధించారని కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ గా విభజించారని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాని రక్షించి దేశాన్ని కాపాడుకునేందుకు బలమైన రైతాంగ ఉద్యమాలను చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందుకని దేశ వ్యాప్తంగా రైతాంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్న ఏఐకేఎఫ్ మరియు జే కే ఎస్ ప్రణాళిక బద్ధంగా విలీనం కావడానికి ఐక్య సమావేశాలను డిసెంబర్ 9 ,10 తేదీల్లో వరంగల్ జిల్లా గిర్నిబావిలోని జి ఆర్ బి కన్వెన్షన్ హాల్లో జరుగుతున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసరెడ్డి రాష్ట్ర నాయకులు తుకారాం నాయక్ మంద రవి తుకారం భాస్కర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడు విడుదల సర్పంచ్ ఎన్నికలు షెడ్యూల్ విడుదల

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 260 గ్రామ పంచాయతీలకు చెందిన 2,268 వార్డులతో మూడు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయిబీ మొదటి దశలో 85 జీపీలు (748 వార్డులు) రుద్రంగి 10, వేములవాడ అర్బన్ 11, వేములవాడ రూరల్ 17, కొనరావుపేట 28, చందుర్తి 19రెండవ దశలో 88 జీపీలు (758 వార్డులు) బోయిన్‌పల్లి 23, ఎల్లంతకుంట 35, తంగళ్లపల్లి 30మూడవ దశలో 87 జీపీలు (762 వార్డులు) ఎల్లారెడ్డిపేట 26, వీర్నపల్లి 17, ముస్తాబాద్ 22, గంభీరావుపేట 22బీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.



ABSTRACT

| Sl.No | Phase | Revenue Division | Name of the Mandal | No.of GPs Going to Poll | No of Wards covered | No of Polling Stations |
|---|---|---|---|---|---|---|
| 1 | Phase-I | Vemulawada | Rudrangi | 10 | 86 | 86 |
| 2 | Phase-I | Vemulawada | Vemulawada | 11 | 104 | 104 |
| 3 | Phase-I | Vemulawada | Vemulawada Rural | 17 | 146 | 146 |
| 4 | Phase-I | Vemulawada | Konaraopet | 28 | 238 | 238 |
| 5 | Phase-I | Vemulawada | Chandurthi | 19 | 174 | 174 |
| | Phase-I | | | 85 | 748 | 748 |
| 1 | Phase-II | Vemulawada | Boinpalli | 23 | 212 | 212 |
| 2 | Phase-II | Sircilla | Ellanthakunta | 35 | 294 | 294 |
| 3 | Phase-II | Sircilla | Thangallapalli | 30 | 252 | 252 |
| | Phase-II | | | 88 | 758 | 758 |
| 1 | Phase-III | Sircilla | Yellareddypet | 26 | 226 | 226 |
| 2 | Phase-III | Sircilla | Veernapalli | 17 | 132 | 132 |
| 3 | Phase-III | Sircilla | Mustabad | 22 | 202 | 202 |
| 4 | Phase-III | Sircilla | Gambhiraopet | 22 | 202 | 202 |
| | Phase-III | | | 87 | 762 | 762 |
| | TOTAL | | | 260 | 2268 | 2268 |

Therefore, this is submitted for favour of kind information.

Yours faithfully,
District Collector & (FAC)
District Election Authority
Rajanna Sircilla District

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వైరాలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

**వైరా నీలగిరి వార్త:/**

మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని , జిల్లా కలెక్టర్ దురిశెట్టి తెలిపారు. మహిళలకు గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఇంద్రమ్మ చీరల పథకం ఇంద్ర గాంధీ జయంతి నాడు చీరల పంపిణీ చేశారు ,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,మరియు రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం చేయూతనిస్తుందని. నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు



# తాజా మాజీ జిల్లా అధ్యక్షులను సన్మానించిన మాజీ కౌన్సిలర్ బత్తుల గీత

**నీలగిరి వార్త వైరా:**

జిల్లా కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను మంగళవారం వైరా ఎస్వీఎస్ గార్డెన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన వైరా మున్సిపాలిటీ రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ బత్తుల గీత శ్రీనివాస్ రావు దంపతులు శాలువా కప్పి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన నూతి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపి ,అదే విధంగా పూవ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు పార్టీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ ఇంచార్జి కలెక్టర్

## మూలవాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రధాన రహదారి విస్తరణ

## డబుల్ బెడ్ రూం నిర్మాణాల పరిశీలన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**అధికారులకు సూచనలు**



భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కులు చెల్లింపువేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్ ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ. 5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు.భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు. భీమేశ్వర ఆలయంలో పూజలు భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇంచార్జి కలెక్టర్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ ను ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వంశీ కృష్ణకు ధన్యవాదాలు తెలిపిన రఘునాథ్ రెడ్డి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల డి.సి.సి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ఎంపీ వంశీ కృష్ణను కలిసి కృత్ఞతలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా రఘునాథ్ రెడ్డి నియామకం సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణను కలిసినట్లు తెలిపారు. పార్టీ బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహాల పై చర్చించారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కుటుంబాన్ని మరింతగా బలోపేతం చేయడంలో పూర్తిస్థాయిలో కృషి చేస్తానని రఘునాథ్ రెడ్డి తెలిపారు. రఘునాథ్ రెడ్డి వెంట బండి సదానందం యాదవ్, సీనియర్ నేత పోషం ఉన్నారు..



# వర్ధన్నపేట లో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద,

## ఎమ్మెల్యే నాగరాజు,

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంగళవారం సుమారు రూ. 28 కోట్ల నిధులతో నిర్మించబడనున్న ఆసుపత్రికి భూమిపూజను గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద టీజీ క్యాబ్ చైర్మన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. విద్య, వైద్యరంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వంద పడకల ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజల కళ అని, అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఉప్పరపల్లి వద్ద వంద పడకల ఆసుపత్రి పనులను చేపడుతున్నామని, వీలైనంత త్వరగా ఆసుపత్రి పనులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలోని డయాలసిస్ పేషెంట్లు వైద్యం కోసం ఎంజీఎం వెళ్లాల్సి వస్తుందని, వర్ధన్నపేట నియోజకవర్గానికి డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని, డయాలసిస్ సెంటర్ మంజూ రుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మున్సిఫ్ కోర్టు ప్రారంభమవుతుందని,అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్యం, క్రీడారంగ బలోపేతంపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, త్వరలోనే నియోజకవర్గానికి స్టేడియం మంజూరు అవుతుందన్నారు. ఇటీవలే వరంగల్ జిల్లా కలెక్టర్ జల సంరక్షణలో అవార్డును అందుకున్నందుకు కలెక్టర్ కు అభినందలు తెలిపారు. మహిళా కలెక్టర్ అయి అనునిత్యం ప్రజల్లో ఉంటూ వరంగల్ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ప్రజలు సమీప ప్రాంతాల్లోనే నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా ఆధునిక పరికరాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, సిబ్బంది నియామకాలు అన్నింటినీ ప్రాధాన్యతతో అమలు చేస్తామన్నారు.ఈ ఆసుపత్రి ద్వారా అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, పిల్లల వైద్య సేవలు వంటి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. అంబులెన్స్ సేవలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తాము.వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుందని, ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తాం" అని అన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఎంజీఎం ఆస్పత్రిపై భారం తగ్గుతుందని, త్వరలో ఆస్పత్రి నిర్మాణం పూర్తయి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రస్తుతం 300, 400 ఓపి పేషెంట్లు వస్తున్నారని, భవిష్యత్తులో ఓపీ పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. మెడికల్ హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబ శివరావు, డిసిహెచ్ రామ్మూర్తి, పర్యవేక్షకులు నరసింహ స్వామి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తిరుపతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీళ్లగిరి వార్త.**

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు బ్యాంక్ రుణాలపై వడ్డీ రాయితీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు సంబందించిన 8178 మహిళా సంఘాలకు 17కోట్ల 36లక్షల బ్యాంక్ లింకేజి రుణాల వడ్డీ రాయితీ చెక్కులను ఆయా మండల సమాఖ్యలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో మహిళా సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులందరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక అన్నలా ఆడబిడ్డల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అందుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుతున్నట్లు వెల్లడించారు. ప్రోత్సాహం అందిస్తే మహిళలు ఏదైనా సాధించగలరని తెలిపారు. నియోజకవర్గ మహిళలకు ఎల్లవేళలా అండగా ఉంటా నని, ఏ సమస్య ఉన్నా నా ద్రుష్టికి తీసు కువస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళలు ఏ పని చేసినా చిత్తశుద్ధితో చేస్తారని అందుకే ఏ రంగంలో అయినా విజయం సాధిస్తారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ రిజ్వాన్ భాష గారు, స్టేషన్ ఘనపూర్ నియోజ కవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కడియం శ్రీహ రి ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మహిళలు కుటుంబం గురించే ఎక్కువగా ఆలోచిస్తారని, ఓర్పుతో కుటుంబ బాధ్యతలు నేరేవేరుస్తారని అన్నారు. మహిళల ఆశీర్వాదంతోనే కుటుంబాలు అయినా, ప్రభుత్వాలు అయినా నిలబడుతాయాని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డివో, ఆర్డివో, డిపిఎంలు, ఎపిఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## ఆంగ్ల భాషలో విద్యార్థులు మెరుగ్గా ఉండాలి.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్. దర్గా కాజీపేట జాగీర్, అయోధ్య పురం లోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా దర్గా కాజీపేట జాగీరు ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతో పాటు అయోధ్య పురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కాజీపేట జాగీర్ ప్రాథమిక పాఠశాలలో మూడు, నాలుగో తరగతులను కలెక్టర్ సందర్శించారు. నాలుగో తరగతిలో ఉపాధ్యాయురాలు ఆంగ్లంలో పాఠ్యాంశం చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాన్ని చదివించారు. తెలుగు ఆంగ్ల మాధ్యమ పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మూడో తరగతిని కలెక్టర్ సందర్శించి గణిత సబ్జెక్టును బోధిస్తుండగా కలెక్టర్ విద్యార్థులను గణితానికి సంబంధించిన ప్రశ్నలను వేయగా విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఉపాధ్యాయురాలు బ్లాక్ బోర్డుపై కూడికలు, తీసివేతల లెక్కలను రాయగా విద్యార్థులు సమాధానాలను రాశారు. ఆంగ్లంలో పఠనం చేసిన విద్యార్థులను, లెక్కలను రాసిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. అయోధ్య పురంలోని పాఠశాలలో తరగతులను కలెక్టర్ పరిశీలించి ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, అందరికీ పాఠ్యపుస్తకాలు ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు. వంట గదిలోని సరుకులను పరిశీలించి, విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడే విధంగా, రాసే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆంగ్ల భాష లో మెరుగ్గా ఉండేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను ముందు కూర్చోబెట్టాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, చదవడం, రాయడం వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ మన్మోహన్, ఎంఈవో మనోజ్ కుమార్, తహసీల్దార్ భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శుభవార్త చెప్పిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస నాయక్

**నీలగిరి వార్త వైరా:/**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నీటిపారుదల శాఖా అధికారులు, అఖిల పక్ష నాయకులు, రైతులతో సమావేశమై వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శుభవార్త చెప్పినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులు రెండు పంటలు పండించుకునే విధంగా ఇటీవల కాలంలో 100 కోట్లు వెచ్చించి సీతారామ ప్రాజెక్ట్ నుంచి రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్కు అనుసంధానం చేసి వైరా రిజర్వాయర్ కు ఎప్పుడు నిండుకుండ లాగా ఉంచే విధంగా ఏర్పాటు చేసి తద్వారా రైతులకు రెండు పంటలు పండించుకునేందుకు నీళ్ల పుష్కలంగా ఇవ్వాలని ఏర్పాటు చేసినాము దాంట్లో భాగంగానే రబీ పంట సాగు డిసెంబర్ మొదటి వారంలో కుడి ఎడమ కాలువల ద్వారా నీళ్లు విడుదల చేస్తామని అఖిలపక్ష నాయకులతో వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులతో సమావేశమై ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మచ్చ వెంకటేశ్వరరావు(బుజ్జి), కట్ల సంతోష్, శ్రీరామనేని భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పమ్మి అశోక్, యమసాని వెంకటేశ్వరావు, మోత్కూరి వెంకటేశ్వరావు, బొజ్జ రెడ్డి, చింతనిప్పు శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, షేక్ మౌలాలి, షేక్ సైదా, పొట్టపల్లి శ్రీను, కోసూరి వెంకటరమణ, తుమ్మల సత్యం, గుత్తా రామారావు, నార్వనేని అశోక్, మంచాల జయరాజు, గుత్తా కళావతి, షేక్ మాస్తాన్, గొల్లపూడి కృష్ణారావు, నాగబోయిన కృష్ణ, శీలం సురేందర్ రెడ్డి, గోసు రాధాకృష్ణ, జవ్వాజి నాగరాజు, గుజ్జర్లపుడి చార్లెస్, అయిలూరి కోటా రెడ్డి, పుల్లం రాజు, షేక్ అల్లిసాహెబ్, యరమాల కృష్ణ రెడ్డి, కారుమంచి లచ్చులు, వున్నావరపు కొండలు, సూర్యదేవర శ్రీధర్, కొల్లి రమేష్,నీటిపారుదల శాఖ అధికారి శ్రీను తదితరులు పాల్గొన్నారు...



# గ్రామ పంచాయతీ' ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల నుండి మంగళవారం అదనపు కలెక్టర్, డిపిఓ, డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగు నీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసు కోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గ దర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల




కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

# బీసీ ద్రోహుల దిష్టిబొమ్మ దహణం

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల మొండి వైఖరి వీడాలి.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ద్రోహుల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కపటప్రేమని చూపిస్తున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తీసుకొచ్చిన జీవో 9 ని రద్దు చేసి 46 జీవోని తీసుకురావడం బీసీలను నమ్మించి మోసంచేయడమే అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పోరాటాలు చేయని అగ్రవర్ణాలకు వత్తాసు పలికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం పెంచి 60 శాతం ఉన్న బీసీల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తుంది.బీసీలను కేవలం ఓటు బ్యాంక్ గా చూస్తున్న బీజేపీ కి తగిన బుద్ధి చెపుతామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ ద్వారా చట్టబద్ధత కల్పించేలా కృషి చేయాలని తెలిపారు.కేవలం వారం వ్యవధిలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఆమోదించిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం 60 శాతం జనాభా ఉన్న బీసీల పట్ల సవతి ప్రేమ చూపిస్తూ,అగ్రవర్ణాల పార్టీగా మారిన తీరు మార్చుకోకపోతే రాబోవు పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ఆమోదించకపోతే లక్షలాది మందితో పార్లమెంట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. పార్టీ గుర్తు లేని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్,బీజేపీ పార్టీలు మోసం చేస్తున్నాయని,చట్టబద్ధమైన రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్,చాకలి రాజయ్య,కొత్తపల్లి మల్లన్న,హజీజ్,రాజీవ్,వడ్ల సురేష్,అంగడి బాబా, ప్రవీణ్, కృష్ణ, నర్సింలు,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా అడుగులు.
## 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళా మహిళ సంఘంలో సభ్యురాలుగా చేరాలి.
## మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు పంపిణీలో మంత్రి పొన్నం ప్రభాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం విడుదల చేసింది. హుస్నాబాద్ నియోజక వర్గానికి చెందిన 7 మండలాలకు హైదరాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాస గృహంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించారు. హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ చేశారు. అందులో హనుమకొండ జిల్లాకి సంబంధించి ఎల్కతుర్తి , భీమదేవరపల్లి మండలాలకు సంబంధించి 1642 మహిళా సంఘాలకు ఒక కోటి 59 లక్షల 58 వేల రూపాయల వడ్డీలేని రుణాలు అందించడం జరిగింది. ఇందులో ఎల్కతుర్తి మండలానికి 775 మహిళా సంఘాలకు 74 లక్షల 42000 , భీమదేవరపల్లి మండలానికి 867 మహిళా గ్రూపులకు 85 లక్షల 16 వేల రూపాయల వడ్డీలేని రుణాలు చెక్కులను అందించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు విడుదల చేసిందని హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ 7 మండలాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయలు చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. వడ్డీలేని రుణాలు పొందిన మహిళా సంఘాలకు శుభాకాంక్షలు తెలి



పారు.రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనీ ఆకాంక్షించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించి వడ్డీలు ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు.18 సంవత్సరాల పైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందనీ, ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# 30 సంవత్సరాల కళ్యాణి రత్నపూర్ గ్రామ ప్రజల కలను నెరవేర్చిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కళ్యాణి గ్రామంలో 2.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడనున్న కళ్యాణీత్నాపూర్ హై లెవల్ బ్రిడ్జ్‌కు శంకుస్థాపనఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు కళ్యాణి గ్రామంలో కళ్యాణి రత్నాపూర్‌ను కలుపుతూ నిర్మించబడుతున్న 2.5 కోట్ల రూపాయల హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రజలకు మేల్కొలిపే వాగ్దానాన్ని మరోసారి నెరవేర్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ"ఈ బ్రిడ్జ్ కోసం స్థానిక ప్రజలు గత 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఈ బ్రిడ్జ్ లేకపోవడంతో ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయి. చాలామంది ప్రాణనష్టాలు కూడా చోటుచేసుకున్నాయి. 'గడప గడపకు' పాదయాత్ర సందర్భంగా కళ్యాణి, రత్నాపూర్ గ్రామ ప్రజలు ఈ వంతెన నిర్మాణం కోసం నన్ను కోరగా, అప్పుడే నేను ఈ పనిని చేపట్టాలని హామీ ఇచ్చాను. నేడు ఆ హామీని నిలబెట్టుకుంటూ శంకుస్థాపన చేయడం నాకు ఆనందంగా ఉంది" అని తెలిపారు.వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన నేపథ్యంలో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాల స్వప్నం నిజం అవుతుందన్న విశ్వాసంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. పనులు నిర్ణీత సమయంలో పూర్తి అవుతాయన్న నమ్మకం వ్యక్తం చేశారు.



# బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై గ్రామస్థాయి నుండి సభ్యత్వ నమోదు,కమిటీల ఏర్పాటుకై పలు చర్యలు ముమ్మరం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి!పార్లమెంట్లో బీసీ బిల్లులపై చర్చ జరపాలి! పార్లమెంటును స్తంభింపజేసి,బిల్లుల ఆమోధంకై కేంద్రంపై రాష్ట్ర ఎంపీలు ఒత్తిడి చేయాలి! బీసీ సాధికారత సంఘం రాష్ట్ర కార్యవర్గ అత్యవసర సమావేశం బంజారాహిల్స్ లోని రోడ్ నెంబర్ 12 లోగల సంఘ కార్యాలయంలో రాష్ట్ర సంఘ అధ్యక్షులు ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై, బీసీలు సంఘటితంగా ఉండి హక్కుల సాధనకై,బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో రావాల్సిన వాట, బడ్జెట్లో బీసీ సంక్షేమ కార్యక్రమాలకు రావాల్సిన కోటాకై పోరాడుటకు గాను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బీసీ సాధికారిత సంఘం సభ్యత్వ నమోదు,కమిటీల ఏర్పాటు అనివార్యంగా భావించి డిసెంబర్ 12 వ తేది నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం వేములవాడ పుణ్యక్షేత్రం నుండి ప్రారంభించుటకు రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.ప్రతాని రామకృష్ణ గౌడ్ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సారికారిత సంఘం బలోపేతంకై జనాభా దామాషాన బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా, విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో చట్టబద్ధంగా రాజ్యాంగ బద్ధంగా శాస్త్రీయంగా కోటా సాధించుటకై,బీసీ సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర,కేంద్ర బడ్జెట్లో వాటా సాధుటకు గాను,కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు గాను,బీసీ జనాభా దామాషాన మంత్రివర్గంలో, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో ప్రాతినిథ్యం కల్పించుట గాను పోరాడుటకై గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బీసీ సాధికారిత సంఘము పటిష్ట వంతంకై సభ్యత్వ నమోదు, సంఘ కమిటీల ఏర్పాటు అవసరమన్నారు.కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ, బీసీలకు రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ మాట్లాడుతూ,డిసెంబర్ 1 వ తేది నుండి జరుగనున్న పార్లమెంటు సమావేశాల్లో పెండింగ్ బిల్లులు చర్చకు వచ్చేలాగ,రాష్ట్ర జాతీయ ఎంపీలు 16 మంది కృషి చేయాలని,పార్ల మెంట్లో బీసీ బిల్లుల ఆమోదంపై మాట్లాడాలని, అవసరమైతే పార్లమెంటును స్తంభింప జేయడానికి వెనుకాడ వద్దని,రాజ్యాంగ బద్దంగా





బిల్లులు ఆమోదం పొందేవరకు,షెడ్యూల్ 9 లో చేర్చే వరకు పోరాడాలని అవసరమైతే రాజీనామాకు సిద్ధపడాలని అన్నారు అలాగే గంగుల అంజలి యాదవ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆర్.వి. మహేందర్ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు పొలాస వాసు రాష్ట్ర కార్యదర్శి తదితరులు మాట్లాడుతూ, బీసీలకు గత అసెంబ్లీ ఎన్నికల్లో,పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను నెరవేర్చేంతవరకు బీసీ సాధికారిత సంఘం నిరంతరం పోరాడుతూనే ఉంటామని బీసీ హక్కుల సాధనకై కోర్టుల్లో న్యాయ పోరాటం కేంద్రంలో రాజకీయ పోరాటం చేస్తామని రాష్ట్ర బీసీ జేఏసీ తో బీసీ హక్కుల సాధనకై కృషి చేస్తామన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండల తిమ్మాపూర్ విలేజ్ గ్రామానికి చెందిన ఇద్దరికీ మాసిడి సౌజన్య అలాగే చిమ్మ లక్ష్మి కి వీళ్ళ ఇద్దరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటు కాగానే ఇందిరమ్మ ఇల్లు మంజురు చేస్తాము అని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మాసిడి సౌజన్య చిమ్మ లక్ష్మి కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు. మాసిడి సౌజన్య చిమ్మ లక్ష్మి గారు సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాసిడి సౌజన్య చిమ్మ లక్ష్మి మాట్లాడుతు గత 20 సంవత్సరాలుగా మాకు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నాము. గత పాలకులు మాకు ఇల్లు ఇప్పిస్తామని మోసం చేసి మా ఓట్లు వేయించుకున్నారు కానీ గెలిచాక మాకు ఇల్లు ఇవ్వలేదు. ఎమ్మెల్యే మదన్ మోహన్ మాకు ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజురు చేసిన ఎమ్మెల్యే గారికి ధ్యానావదలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ అధ్యక్షుడు ఆందోల్ నర్సింలు. తాండ అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ వారితో పాటు ఎంపిడీవో తాహేర బేగం ఎంపీవో ప్రకాష్ శ్రీనివాస్ గౌడ్ నీలసమేశ్వర్. కాసల్ లక్ష్మణ్. దుంపల కిష్టయ్య చిన్న మల్లేష్ మాసిడి మురళి. చిమ్మ సంగమేశ్వర్ మామిడి రవీందర్. కుర్మా మల్లేష్. చిమ్మ సత్యనారాయణ. దుంపల లక్ష్మణ్. దుంపల ఎంకటి దుంపల సాయి బాబా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొనారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామానికి చెందిన 50 మంది మహిళలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు... ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న పథకాలు, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి విషయాల గురించి మహిళలకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సబండ వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం ప్రతినిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నేడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, వారి వెంటే ఉండి పార్టీ అభివృద్ధి కోసం, నియోజకవర్గ అభివృద్ధిలో తోడుంటామని తెలిపారు.

## డిసిసి అధ్యక్షులు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులకు సన్మానం

వీరి నాయకత్వంలో పార్టీ ముందుకు వెళ్ళుతుంది

డిసిసి ఉపాధ్యక్షులు కల్వల రాంచందర్

**కరీంనగర్ ప్రతినిధి (సతీష్) నీలగిరి వార్త**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎన్నిక కాగా, అలాగే సిటీ కాంగ్రెస్ అధ్యక్షులుగా వైద్యుల అంజన్ కుమార్ లు నియామకం సందర్భంగా వారిద్దరిని కలిసి శాలువాలు కప్పి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కల్వల రాంచందర్ ఘన సన్మానం





చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు.

## సీనియర్అడ్వకేట్ వి ఎల్ నరసింహారెడ్డి గుండెపోటుతో మృతి

సారు మీ జ్ఞాపకాలను మేము మరువలేము...మీరు కన్న కలలను నిజం చేస్తాము...ఎల్ దశరథ్ బాలరాజ్ గురువుకు రసింహారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు... మీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాము....

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

గారు నిన్న రాత్రి(24-11-2025) 10 గంటల 30 నిమిషాలకు గుండెపోటుతో మరణించడం కామారెడ్డి ప్రాంత ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. ఆయన కామారెడ్డి మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లో నిరుపేదల కోసం, కార్మిక వర్గ సంక్షేమానికి గత 40 సంవత్సరాలుగా నిరంతరం తపనపడుతూ వారి మేలు కోసం జీవితమంతా కృషి చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కామారెడ్డి జిల్లా కార్యదర్శి మరియు ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు గా సేవలం దించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో రంగాచారి కాలనీ, కామారెడ్డిలో పనిహారం రంగాచారి కాలనీ పేరు తో హమాలీలకు ఇళ్ల స్థలాలు, బతుకమ్మ కుంటలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలను ప్రజా ఉద్యమాల ద్వారా సాధించిన వ్యక్తి. అదే విధంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహించారు . నమ్మిన సిద్ధాంతాలను కట్టుబడి చివరి శ్వాస వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి .పోరాటాల ద్వారా ఏదైనా సాధించు కోవచ్చని తన ఆచరణలో నిరూపించారు. ఎన్నో ప్రజా సమస్యలపై గలమెత్తి ఎంతటి వారైనా సరే వారిని నిలదీసే గొప్ప వ్యక్తిత్వ ంనరసింహారెడ్డిగారిది. డిగ్రీ కళాశాల ఆస్తుల సాధన కోసం, క్లబ్ భవనాన్ని ప్రభుత్వపరం చేసిన ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం, మహిళా సమస్యలపై పోరాటాల్లో కలిసిపనిచేశారు. న్యాయ



వాదుల సమస్యల కోసం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందుండి నడిపించారు. తెలంగాణ కోసం తాను పనిచేసే పార్టీని నిలదీసి, వారు తీర్మానం చేసేవరకు అలు పెరగకుండా నాయకత్వాన్ని చైతన్యం చేశారు. పేద ప్రజలకు, సామాన్యులకు న్యాయాన్ని అందజేయడం కోసం చివరి వరకు పోరాటం చేసి భౌతికంగా దూర మైన వారి యొక్క ఆలోచనలు, ఆచరణ లక్ష్యంగా పనిచేయడమే వారికి మా యొక్క నివాళులు అర్పించారు.

## డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం -ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్

డ్రగ్స్‌పై యుద్ధం అవగాహననే అస్త్రం

మత్తుపదార్థాలకు బానిసవ్వొద్దు విద్యార్థుల ప్రతిజ్ఞ

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: నవంబర్ 25 :**

యువత భవిష్యత్తు రక్షణ కోసం ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలన ఉద్యమంలో భాగస్వాములు కావాలని రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ"డ్రగ్స్‌కు అలవాటు పడితే ఏకాగ్రత కోల్పోయి చదువులో వెనుకబడిపోతారు. భవిష్యత్తు లక్ష్యాలు దూరమవుతాయి. ఒకసారి మత్తుపదార్థాల బానిసైతే జీవితం చీకటిలోకి నెట్టబడుతుంది" అని హెచ్చరించారు.డ్రగ్స్ విక్రయించే వారిని, వినియోగించే వారి సమాచారం ఉన్నంతవరకూ వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులచే మత్తుపదార్థాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డ్రగ్స్ నిర్మూలనపై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సంజీవ్, సీనియర్ లెక్చరర్ కే.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, స్టూడెంట్ కౌన్సిలర్లు జి.కనకయ్య, శ్రీగోధా, ఎక్సైజ్ సిబ్బంది రఘు, రాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ షాక్ హామీలన్నీ గాలిలోకే

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

రైతు బందుకు మంగళం సన్నం వడ్ల బోనస్ విడుదలలో నిర్లక్ష్యంఎన్నికల్లో ఇచ్చి నహామీలు ఇవ్వాలని డిమాండ్ రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీల అమలు విష యంలో ప్రభుత్వం పూర్తిగా వెనక్కి తగ్గిందని రాష్ట్ర జడ్పీటీసీ ల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో రైతుల కోసం ప్రకటించిన పథకాలు, ఆర్థిక సహాయాలు ఇంకా అమ ల్లోకి రాకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తమ వుతోంది.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతు బంధు ఎకరాకు రూ.7,500 చెల్లిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని తెలంగాణ రాష్ట్ర మాజీ జడ్పిటిసి ల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పుడు రైతులను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు.సన్నం వడ్ల బోనస్‌పై అలస త్వంరాష్ట్ర వ్యాప్తంగా సన్నం వడ్లు కొను గోళ్లు జరుగుతున్నాబోనస్ విడుదలలో ప్రభుత్వం తీవ్ర ఆలస్యం చేస్తున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. "పొ లాల్లో పంటలు కోతపడి గోదాముల్లో దిగబడ్డా రైతుల ఖాతాల్లో బోనస్ జమయ్యే పేరే లేదు" అని వ్యాఖ్యానించారు.కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం హామీ ఎక్కడ?ఎన్నికల హడావిడిలో కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయంలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు కనిపిం చలేదని ఆరోపించారు "మాటలు చెప్పడమే కానీ అమలు మాత్రం ఎక్కడ?" నిలదీ శారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి



ందని రైతులు, బీద కుటుంబాలు మళ్లీ మోసపోయారని విమర్శిస్తున్నాయి. "ప్రజ లు నమ్మి ఓటు ఇచ్చారంటే అది కేవలం నమ్మకం కాదు బాధ్యత కూడా. ఆ బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించడంలో విఫలమైంది" అని వారు ఆరోపిస్తున్నారు. రైతులలో ఆందోళన, ఆవేదనపంటలు పం డినా లాభాలు రావడం లేదు. ప్రభుత్వ పథకాలు నిలుపుదల అవుతుండడంతో గ్రామాల్లో రైతులలో ఆందోళన పెరుగు తోంది. బోనస్ కోసం, సబ్సిడీల కోసం, వాగ్దానాల కోసం ఎదురు చూస్తూ మళ్లీ ఎన్నికల హామీలే గుర్తొస్తున్నాయని వారు అంటున్నారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కి బోనాలతో బ్రహ్మరథం పట్టిన గాంధారి మండల ఆడబిడ్డలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో కలిసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల 3.78 కొట్ల చెక్కును ఆంధిచిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ .గాంధారి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఇంది రమ్మ చీరల పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గాంధారి మండలంలోని ఆడబి డ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొని మదన్ మో హన్ కి తిలకం దిద్ది బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆడబిడ్డలందరికీ నాణ్య మైన చీరలను మహిళలకు అందజేశారు. సభలో ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూలి మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఇందిరమ్మ క్యాంటీన్, ఇందిరమ్మ హౌసింగ్,మహిళా శక్తి బృందాల అభివృద్ధికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి, స్వయం సహాయ సంఘాల కోసం పెట్రోల్ బంక్ స్థాపనకు అవసరమైన భూమిని ప్రభుత్వ అధికారులు ఇప్పటికే గుర్తించినట్టు ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని చెప్పారు.అదేవిధంగా, గాంధారి మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి మహిళా సంఘాల కార్యకలాపాల కోసం ప్రత్యేక



భవన నిర్మాణాన్ని త్వరలో చేపడతామని ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఇచ్చిన ఇందిరమ్మ చీరలతో, 3.78కొట్ల వడ్డీ లేని రుణాల చెక్కును మరియు హామీతో ఆడపడుచులు సంతోషం వ్యక్తం చేశారు

## కమ్యూనిస్టు నాయకుడు నరసింహారెడ్డికి విప్లవ జోహార్లు

పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ

సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ వి ఎల్ నరసింహారెడ్డి గారు ప్రముఖ న్యాయవాది నిన్న రాత్రి 10 గంటల 30 నిమిషాలకు గుండెపోటుతో మరణించడం జరిగిందనీ ఈరోజు ఉదయం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ నరసింహారెడ్డి గారి పార్థివదేహానికి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు



ఆయన కామారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిరుపేదల కోసం కార్మిక వర్గం కోసం గత 40 సంవత్సరాలుగా నిరంతరం ప్రజల కోసమే పోరాటాలు చేసిన చరిత్ర ఆయనది అదే విధంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహించి పోరాటాల ద్వారా ఏదైనా సాధించుకోవచ్చని నమ్మిన సిద్ధాంతాలను కట్టుబడి చివరి శ్వాస వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం కామారెడ్డి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి నష్టమని అన్నారు ఎన్నో ప్రజాస్వామిక ఉద్యమాల్లో ఆయనతో కలిసి పనిచేయడం జరిగిందని ప్రజాసామికవాది పేదల పక్షపాతి అయినా కామ్రేడ్ నరసింహారెడ్డి గారికి వినమ్రంగా నివాళులు అర్పిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్, వెంకట్ గౌడ్ ,మోతిరామ్ నాయక్ , కొత్త నరసింహులు, మోహన్ , దశరథ్ సత్యం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి డీసీపీ సుడిగాలి పర్యటన

ప్రజాభద్రత, పోలీస్ స్టేషన్ కార్యకలాపాలపై ప్రత్యేక పరిశీలన

**నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 25 :**

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి జోన్ డీసీపీ భూక్యా రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ తో కలిసి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని గోదావరిఖని 2 టౌన్, కమాన్ పూర్,రామగిరి, మంథని, మంథని ముత్తారం. పోలీస్ స్టేషన్‌లను సుడిగాలి పర్యటనలో సందర్శించారు. స్టేషన్‌లలో నమోదైన కేసుల వివరాలు, సమస్యలు, ప్రజల జీవన విధానం, ముఖ్యమైన ప్రాంతాలు, సంస్థలు, ప్రాజెక్ట్ లు, చట్ట వ్యతిరేకమైన కార్యకలపాలు, సిబ్బంది పనితీరు, ప్రజలతో పోలీసుల వ్యవహార శైలి వంటి అంశాలను వివరంగా అధికారులతో సమీక్షించారు.

**ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..**

ప్రజల భద్రత,శాంతి భద్రత నిర్వహణ,నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ పరిధిలోని సమస్యలు, పెండింగ్ కేసులు, లా అండ్ ఆర్డర్ అంశాలపై మాట్లాడారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డు నిర్వహణ, రిసెప్షన్ విధులు, పెట్రోలింగ్, బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు, డయాల్ 100 కాల్ స్పందన పై సిబ్బంది తో మాట్లాడారు. సీసీ కెమెరాల పనితీరు, తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజాభద్రత కోసం ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలు తెలుసుకొని చట్టపరదిలో పరిష్కరిస్తూ ముందుండి క్షేత్ర స్థాయిలో సేవలందించాలని తెలిపారు. డీసీపీ వెంట గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సిఐ రాజు, ఎస్ ఐ లు ఉన్నారు.



## వేములవాడలో రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ను ఆహ్వానించిన బహుజన సేన నాయకులు జింక శ్రీధర్ నవంబర్ 26 బుధవారం రోజున రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో రాజ్యాంగ పుస్తకాల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆహ్వానించిన బహుజన సేన నాయకులు జింక శ్రీధర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగం పై అవగాహన పెంచడం కోసం, దేశ ప్రజల అవసరాలు తీర్చే భారత రాజ్యాంగాన్ని దేశ దేశ ప్రజలందరూ చదవాలని, భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా ప్రజలు రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోలా రాజు, ప్రశాంత్, సాగర్, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఎన్నికలో బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ

తెలంగాణ రాజ్యాధికార పార్టి జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోషి.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క సంతోషి మాట్లాడుతూ తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జిల్లాల వారీగా నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. జీవో నం.46 ప్రకారం 50% రిజర్వేషన్లతో స్థానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఇందులో %ాజ, ాు%ల పంచాయతీలు యథాతథంగా ఉండగ, 22% రిజర్వేషన్ మాత్రమే అమలు చేస్తుండటంతో పలుచోట్ల బీసీ రిజర్వేషన్లకు మాత్రమే



అన్యాయం జరిగిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 22 శాతం ఇచ్చి పబ్బం గడుపుకుంటుందని స్థానిక సంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచిత న్యాయం కలిపించకుంటే బీసీ రాజ్యాధికార పార్టీ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి సిద్ధపడతామని బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు కూడా బీసీలపై మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయని 42% రిజర్వేషన్ అమలు చేయకుంటే బీసీలు చూస్తూ ఊరుకోరని బీసీలంతా ఏకమైతే రాజ్యాధికారం బీసీల దేనని ఈ విషయాన్ని పెత్తందారులు బడా నాయకులు గుర్తుంచుకోవాలని తెలియజేశారు.

# దుంపేట లో బాల్య వివాహాలు నిరోధన కోసం అవగాహన సదస్సు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలంలోని దుంపేట గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యం లో తెలంగాణ ప్రభుత్వం - బాల్య వివాహం చట్టరీత్య నేరం అంటూ 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు 21 సంవత్సరాలు లోపు వారికీ అబ్బాయిలకు పెళ్లి చేయడం చట్టరీత్య నేరం దీనికి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు లక్ష జరిమానాభించ బడుతుంది అనే విషయం పైన వివిధ సమాచారం కోసం సహాయం కోసం మరియు పిల్లలను కాపాడుకోవడం కోసం 1098కి కాల్ చేయండి మహిళా సాధికారతే కేంద్ర విభాగం.జగిత్యాల జిల్లా మహిళల అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జగిత్యాల ఆధ్వర్యంలో మన దుంపేట లో మహిళకు ఈరోజు మహిళలకు మహిళా సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది భేగం, పంచాయతీ కార్యక్రమం కార్యదర్శి చంద్ర శేఖర్ ఐసిపిఎస్ కౌన్సిలర్ శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్స్ గూడూరు గోదావరి శ్రీరాముల సునీత ఆశ వర్కర్ అల్లే స్వప్న మహిళా సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

**కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామంలో**

బాల్య వివాహాలు నిరోధన కోసం అవగాహన సదస్సు నిర్వహించిన ఐసిడిఎస్ అధికారులు సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ అంగన్వాడీ టీచర్ లక్ష్మి తదితరులు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని రామారెడ్డి రహదారి దాని సమీపంలోని శానిటేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని రామారెడ్డి రహదారి, వైష్ణవి ఆసుపత్రి సమీపంలోని శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆ ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్ మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించి చెత్త ఉండకుండా వెంటనే శుభ్రత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఇంటింటి చెత్తను ప్రతీ రోజూ సేకరించాలని, ఎక్కడైనా చెత్త పేరుకు పోకుండా రోజువారీ పర్యవేక్షణ చేయాలని, ఆసుపత్రులు, రహదారులు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టాలని,చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయకుండా పౌరుల ఆరోగ్యం, శుభ్రమైన పర్యావరణం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలంటూ, స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధన కోసం మున్సిపాలిటీ పూర్తి నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## డిసిసి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మేడిపల్లి సత్యంకు సన్మానం

**విద్య వైద్యం మౌలిక వసతులకు ఎమ్మెల్యే సత్యం చేస్తున్న కృషి మరువలేనిది**

**కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్ డి .అంజిరెడ్డి**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మంగళవారం కరీంనగర్ సాయి బాలాజీ నగర్‌లో కోట రెసొనెన్స్ జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్ డి.అంజిరెడ్డి ఘనంగా సన్మానించారు. పూలదండ వేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. సందర్భంగా కోటా రెసొనెన్స్ జూనియర్ కళాశాలల చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూమేడిపల్లి సత్యం రాజకీయాల్లో ప్రజాకర్షక నాయకుడిగా, అభివృద్ధి పట్ల కట్టుబాటుగా నిలుస్తు న్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ డి సి సిజిల్లా అధ్యక్షులు గా రావడం ఆనందకరమని, బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి జిల్లాలో పార్టీ శక్తిని పెంచుతారనే నమ్మకం ఉందన్నారు.జిల్లాలో విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధి కోసం సత్యం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించిన అంజిరెడ్డి ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు చూపే నేతగా సత్యం పేరు పొందారని అన్నారు. ఆయన నాయకత్వం జిల్లాకు మరింత సానుకూల మార్పులు తీసుకువస్తుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా జిల్లాలో సమన్వయాన్ని బలోపేతం చేయడంలో సత్యం కీలక పాత్ర పోషిస్తారని అంజిరెడ్డి పేర్కొన్నారు. యువతకు ప్రోత్సాహం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్న సత్యం వంటి నాయకులు ముందుండటం పార్టీకి బలం అని వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో అజయ్ రెడ్డి స్థానిక నాయకులు, విద్యావేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జాగృతి జనం బాట విజయవంతం చేయాలి - రియాజ్ అహ్మద్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

జాగృతి జనం బాట, బాయి బాట కార్యక్రమం పై గోదావరిఖని హెచ్.ఎం.ఎస్ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. జాగృతి జిల్లా అధ్యక్షులు కోదాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పరిశీలకులు రియాజ్ అహ్మద్, బాలాజీ రావు, నిట్టూరి రాజు, వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతు జాగృతి జనం బాట కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. అందుకోసం నాయకులు కార్యకర్తలు బేధాభిప్రాయాలు లేకుండా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి బాధ్యులు హారిక, రాజేష్ యాదవ్, సకినాల ప్రతాప్, రాజిరెడ్డి, శంకర్ గౌడ్, సదానందం, అజిత్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల్లో చైతన్యం కోసం పోలీసుల కళా ప్రదర్శనలు

**పోలీస్ కళా బృందం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విస్తృత కార్యక్రమాలతో సామాజిక అంశాల పై అవగాహన**

**సత్ఫలితాలిస్తున్న అవగాహన కార్యక్రమాలు మూఢ విశ్వాసాల పై ప్రజలలో కనిపిస్తున్న మార్పు**

**జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పురాతన కాలం నుండి కళా ప్రదర్శనలు ప్రజలను చైతన్యపరచడానికి అత్యంత ప్రభావవంతమైన సాధనం అన్న విషయం అందరికీ తెలిసినదే. ఈ నేపథ్యంతో, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ప్రస్తుత సమాజంలో ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాల్సిన అంశాలను గుర్తించి కామారెడ్డి జిల్లా పోలీసుల కళా బృందం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లాలోని 23 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎక్కువ జనాభా గల మరియు అవగాహన అత్యవసరమైన గ్రామాలను సంబంధిత ఎస్సై / ఎస్ హెచ్ ఓ లు ముందుగానే గుర్తిస్తున్నారు. ఎంపిక చేసిన గ్రామాలు, స్కూలులు, కళాశాలలలో షీ టీమ్ అవగాహన, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, మూఢనమ్మకాల నివారణ, ఎస్సీ/ఎస్టీ చట్టాలు, రైతు ఆత్మహత్యలు, ఏటీఎం జాగ్రత్తలు వంటి ప్రజలకు అత్యంత కీలకమైన అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించే ముందు, కళా బృందం సభ్యులు ముందుగా గ్రామ పెద్దలతో సమన్వయం చేసుకుని, గ్రామస్తులలో కలసిపోతూ వారిలో ఒకరిగా పరిచయం ఏర్పరచుకుంటారు. తమ కళా నైపుణ్యాలైన ఆటలు పాటలు, ప్రాంతీయ భాషయాస ద్వారా ప్రజల హృదయాలను తాకే విధంగా లోతైన అవగాహన అందిస్తున్నారు. ఈ ప్రజానికానికి చేరువైన పద్ధతి గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున సానుకూల మార్పు తీసుకువస్తోంది.ఇప్పటి వరకు కళా బృందం 200కు పైగా గ్రామాలు మరియు విద్యాసంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించి, వేలాది మంది ప్రజలకు వివిధ సామాజిక సమస్యలపై అవగాహన కల్పించింది. ఈ విస్తృత చర్యల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా విధానంలో గణనీయమైన మార్పు కనిపించడం పోలీసు శాఖకు ఒక ముఖ్య విజయమని ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు.రైతులు మరియు ప్రజలు మోసపోవడం వల్ల ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితులు రాకుండా, ముందస్తు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో కళా బృందం స్పష్టంగా తెలియజేస్తోంది. కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కొని, సరైన సహాయం తీసుకొని విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చనే బలమైన సందేశాన్ని ప్రజల్లో నింపుతోంది. అలాగే, మూఢనమ్మకాల పేరుతో జరుగుతున్న మోసాలను నాటికలు, ప్రత్యక్ష ప్రదర్శనలు, షార్ట్ ఫిల్మ్ ద్వారా చేసి చూపుతూ ప్రజల్లో చైతన్యం పెంచుతోంది. ఈ ప్రయత్నాల ప్రభావంతో జిల్లాలో ఇప్పటివరకు ఇటువంటి కేసులు నమోదు కాకపోవడం సంతోషకరమని ఎస్పీ గారు పేర్కొన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు, ఎస్సీ/ఎస్టీ చట్టాలు, అక్రమ స్కీమ్‌లు, ఏటీఎం జాగ్రత్తలు, సైబర్ భద్రత వంటి ముఖ్య అంశాలపై కూడా కళా బృందం నిరంతర అవగాహన కల్పిస్తోంది. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో హెడ్ కానిస్టేబుల్ ఆర్. తిరుపతి, ప్రభాకర్, సాయిలు, శేషరావు తదితరులు బాధ్యతగా పనిచేస్తున్నారని ఎస్పీ గారు అభినందించారు.జిల్లా పోలీసుల కళా బృందం ప్రజలకు మరింత చేరువై, సామాజిక సమస్యలపై అవగాహనను విస్తారంగా కొనసాగించాలని జిల్లా ఎస్పీ సూచించారు.



# అంగరంగ వైభవంగా శ్రీ సర్వదేవత పరంజ్యోతి ఆలయ 24వ వార్షికోత్సవం





**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**2800 వందల మందికి అన్న ప్రసాద వితరణ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కినగర్ లో గల శ్రీ సర్వదేవత పరంజ్యోతి భగవతి ఆలయ 24 వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ వార్షికోత్సవంలో భాగంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటుగా నిజామాబాద్, కామారెడ్డి మెదక్ జిల్లాల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొనడం జరిగింది వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు మాల విరమణ చేసి శ్రీ సర్వదేవత పరంజ్యోతి భగవతిని దర్శించుకోవడం జరిగింది.ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అమ్మ భగవానుల అందజేస్తున్న ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రజలకు అందజేయడం జరుగుతుందని ఆలయ సేవకులు పేర్కొనడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి అన్న ప్రసాద దాతగా ముందుకు వచ్చిన చిలువేరి మారుతి శ్రీదేవి దంపతులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది.ప్రజలు పరంజ్యోతికి వారి సమస్యలను విన్నవించుకుని అనుగ్రహాన్ని పొందడం జరిగింది.24 సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక సేవలను నిర్వహించడంతోపాటుగా గడిచిన ఐదు సంవత్సరాల నుండి ప్రతి మంగళవారం అన్నప్రసాద వితరణ రెండు సంవత్సరాల నుండి పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని దీనికి ఎంతో మంది దాతలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్నారని వారి కుటుంబాలకు శ్రీ సర్వదేవతా పరంజ్యోతి అనుగ్రహం ఉంటుందని వారి కుటుంబాల అభివృద్ధికి ప్రత్యేక ప్రార్థనలను చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ సమన్వయకర్త ఎర్రం చంద్రశేఖర్ చంద్రకళ సేవకులు ఎర్రం విజయ్ కుమార్,డాక్టర్ బాలు,పాత స్వరూప,శ్రీనివాస్,దిగంబర్, పప్పుల రాజేంద్ర ప్రసాద్ శ్రావణి, ప్రసన్న,జ్యోతి,పబ్బ అనసూయ,పద్మ,సువర్ణ, తాటిపాముల సుధాకర్ వినోద్,వెంకటేశం,రామేశ్వర్ పల్లి శ్రీనివాస్,శ్రీదేవి లు పాల్గొనడం జరిగింది.

# నూతన డిసిసి నియామకంపై వివాదాలకు తావివ్వరాదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్రంలో పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా గతంలో డిసిసి అధ్యక్షులుగా పని చేసిన వారిని తప్పించి పార్టీ ప్రక్షాళనలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, కార్యకర్తల, అభిప్రాయాల సేకరణ ఆధారంగా కామారెడ్డి జిల్లాకు నూతన డిసిసి అధ్యక్షులు గా గతంలో కామారెడ్డి డిసిసి అధ్యక్షుడిగా ఉన్న కైలాస్ శ్రీనివాస్ స్థానంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉన్న ఆలే మల్లికార్జున్ ను నియమించారు. మల్లికార్జున్ సేవలను గుర్తించిన రాష్ట్ర అధినాయకత్వం డిసిసి అధ్యక్షులుగా ఆలే మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమించడం జరిగిందిరాష్ట్ర నాయకత్వం నిర్ణయంపై ఒక వర్గా నికి చెందిన సానుభూతిపరులు నాయకత్వం నిర్ణయం పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏకచక్రాధిపత్యం వహిస్తూ తమ వర్గానికి పదవులు ఇచ్చుకున్నప్పుడు సంతృప్తి వ్యక్తం చేయని వారు ఇప్పుడు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కొంతమంది పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ ఇతర పార్టీలో ఉన్న తమ సామాజిక వర్గానికి చెందిన నేతను గెలిపించుకోవాలని గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ ఎన్ని కలలో ఇతర పార్టీలకు ఓట్లు వేయించిన నాయకులు ఈ నియామకం గురించి మాట్లాడటం సిగ్గుచేటు. అంతేకాకుండా గతంలో డిసిసిగా పనిచేసిన నాయకులు ఒక నాయకుడికి కాపలదారుగా మాత్రమే ఉన్నారు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నియమించినప్పటి నుండి మొన్నటి వరకు ఏనాడు కూడా ఏ నియోజకవర్గంలోనూ ఏ మండలంలోనూ పార్టీ బలోపేతం కోసం సమావేశాలు సభలు ఏర్పాటు చేసిన సందర్భాలే లేవు ఆశ్చర్యం ఏమిటంటే గతంలో జిల్లాకు పెద్దదిక్కు అని చెప్పుకునే నాయకుల చేతిలో కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు మరియు నాయకులు అనేక విధాలుగా నష్టపోయారు.జిల్లాలో తాను ఓడిపోవడం వేరే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడం ఆ నేతకు మింగుడు పడటం లేదు తన సామ్రాజ్యం కూలిపోతుందన్న భయంతో తమ అనుచరులతో పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పేపర్ స్టేట్మెంట్లు ఎవరు ఇప్పిస్తున్నారో జిల్లా ప్రజలకు, రాష్ట్ర నాయకత్వానికి సమాచారం ఉంది చాలా మంది ఆశవాహు లు సదాశివ నగర్ మండలానికి చెందిన సీనియర్ నాయకుడు నిజమైన కార్యకర్తలు పార్టీ పదవులు ఆశించడంలో ఎటువంటి తప్పులేదు కానీ పార్టీకి స్థానిక నాయకుడికి వ్యతిరేకంగా పనిచేసే ఆశించే వారందరికీ పదవులు వరించవు. సందర్భాన్ని బట్టి పార్టీకి కట్టుబడి పని చేసే వారికి సరియైన సమయంలో కచ్చితంగా గుర్తింపు ఉంటుంది. అందుకు ఎన్ ఎస్ యు ఐ నుండి నేటి పిసిసి అధ్యక్షునిగా నియమించబడిన మహేష్ కుమార్ గౌడ్ ఒక మంచి ఉదాహరణ, ఎవరైనా సరే ఆశావాహుల్లో ఆందోళన ఉంటే జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర పిసిసి అధ్యక్షుని అపాయింట్మెంట్ కోరి తమ కోరికలను వ్యక్తపరచడంలో తప్పులేదు కానీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరియు కార్యకర్తల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నియమించిన కామారెడ్డి డిసిసి నియామకం పై నోరు జారితే పార్టీ క్రమశిక్షణలో భాగంగా వేటు వేయడం జరుగుతుందని మాజీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి గాంధారి కంటెస్టెంట్ జెడ్పిటిసి సర్దార్ సింగ్ పేర్కొన్నారు.




## బిజెపి అధ్వర్యంలో వందేమాతరం గీతా ఆలాపన

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో బిజెపి నాయకులు చప్పిడి నరేష్ అధ్వర్యంలో జాతీయ గేయం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉదయం నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి కేంద్రంగా వందేమాతరం 150 సంవత్సరాల ఉత్సవాలను నాయకులు బియ్యాల సతీష్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, అందుగుల శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులతో కలిసి గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతరం గీతం 150 సంవత్సరాల వేడుకలను 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా నిర్వహించాలని దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు అని అన్నారు. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరం కు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గౌరవం ఇచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ది వి దీక్షితులు, మల్యాల రాజమల్లు, రోడ్డ మోహన్, దార రవి సాగర్, కర్రవుల వినయ్, శనివారం శ్రీనివాస్, గాదె రాములు, కొంతం రాజు, రంజిత్, కళ్యాణం శ్రీనివాస్, శేఖర్, శంకర్, రమేష్, మల్లేశ్, శ్రీధర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు సొంత నిధులతో చంద్రన్న భరోసా

**ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ చేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**

కామారెడ్డి మండల కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన ప్రేమలత వికలాంగురాలకు చంద్రన్న భరోసా ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ల పంపిణీ చేయడం జరిగింది,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో,చిన్న మల్లారెడ్డి మాజీ సర్పంచ్ ఆనంద్ రావు, హనుమాన్ల గంగయ్య, రాము కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య, నిమ్మ విజయ్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి,చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పిడుగు మమత సాయిబాబా, శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్, రవి పటేల్, రంగ రమేష్,నవీన్,యూత్ నాయకులు,ఆబిద్,ఇమ్రాన్,బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, శ్రీకాంత్, హైమద్,తదితరులు పాల్గొన్నారు.



# ముద్రగడ పద్మనాభం ని కలిసిన కాపు నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి కాపు సంఘం నాయకులు ఆమంచి సోములు నెంబర్ వన్ న్యూస్ ఛానల్ అధినేత మంచాల సాయి సుధాకర్ నాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రసార్ కమిటీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు తోట రామకృష్ణ మరియు తాలపూడి కోఆప్ సంఘం నాయకులు నామా ప్రకాశం గుంటూరు ఒంగోలు జిల్లాల కాపు నాయకులు మంగళవారం కిర్లంపూడి లోని వైఎస్ఆర్సిపి పిఏసి సభ్యులు మాజీ మంత్రివర్యులు మాజీ పార్లమెంటు సభ్యులు ముద్రగడ పద్మనాభం ని మర్యాదపూర్వంగా వారి స్వగ్రాంలో కలిసినారు ఇటీవల అనారోగ్య కారణంగా ముద్రగడ ని ఆరోగ్యాన్ని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ముద్రగడ తనయులు వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ పత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జిగారైన ముద్రగడ గిరిబాబు ని కాపు నాయకులు అందర్నీ మర్యాదపూర్వంగా రిసీవ్ చేసుకోవడం జరిగినది ఆయన స్వగృహంలో వారు ముద్రగడ పద్మనాభ తో కాసేపు మాట్లాడుకున్నారు ముద్రగడ వంటి నీతి నిజాయితీగల నాయకుల్ని ఈరోజు లో రాజకీయాల్లో లేరని వారు కొనియాడారు మరలా ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం పూర్తిగా కోలుకున్నాక జనవరిలో పూర్తిగా రాజకీయాల్లో పని చేస్తాను జనవరిలో అందర్నీ కలుస్తానని నాయకులు ముద్రగడ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు నాయకులు



ఆమంచి సోములు నెంబర్ వన్ ఛానల్ న్యూస్ ఛానల్ అధినేత సుధాకర్ నాయుడు అలాగే తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రసార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ తాళ్లపూడి మండలం అధ్యక్షులు నామ ప్రకాశం చీరాల ప్రకాశం జిల్లా నుంచి వచ్చిన కాపు నాయకులు పాల్గొన్నారు

# అన్నదాతల సంక్షేమానికి ప్రాధాన్యం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాడిపూడి అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు అన్నారు.తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమంని సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి మంగళవారం గ్రామంలో రైతులు ఇంటింటికి వెళ్లి సీఎం సందేశ కరపత్రాన్ని రైతులకు అందజేసి రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం వివరాలు రైతులకు వివరిస్తూ రైతుల కు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు . నామ కొండబాబు మాట్లాడుతూ తాడిపూడి గ్రామంలో 338 మందికి రైతులకు రు 7 వేలు. చొప్పున 23 లక్షల 66 వేలు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఖాతాలో జమ అయ్యే అని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వ్యవసాయ అదికారులు పాల్గొన్నారు.



# పాఠశాలలో మాక్ పార్లమెంట్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు పట్టణం లో పి. ఎమ్ఎమ్ ఎమ్ ఎమ్ హైస్కూల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో హై స్కూల్ లో విద్యార్థులతో మంగళవారం మాక్ పార్లమెంటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. విద్యార్థులు పార్లమెంటులో ప్రధానమంత్రి,మంత్రులు, ఎంపీలు ప్రతిపక్ష పార్టీ ఎంపీలు ఎలా వ్యవహరి స్తారో ప్రదర్శన చేపట్టి ఆకట్టుకున్నారు మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను శాసనసభ్యులు అభినందిం చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ .. చట్టసభల విశిష్టత, వాటి పనితీరు, రాజకీయాలు, రాష్ట్ర అభివృద్ధి ,సామాజిక అభ్యున్నతి పై బాలలకు విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలలకు కేవలం పుస్తకంశాలు మాత్రమే కాకుండా చట్ట సభలు, వాటి పని తీరు, సామాజిక అభ్యున్నతి, మారుతున్న టెక్నాలజీ, రాజకీయాలు, ప్రభుత్వ వ్యవస్థల పనితీరు, రాష్ట్ర అభివృద్ధి వంటి అంశాలపై సైతం వారికి అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. బాలల్లో చట్టసభల గొప్పతనం, వాటి పనితీరుపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రూపొందించిన బాలల మాక్ పార్లమెంటుకి/అసెంబ్లీ రూపొందించారని. పార్లమెంటుకి/అసెంబ్లీ అడుగు పెట్టాలి అనేది ఎంతోమంది కలగా ఉంటుందని, తాము ఎన్నో సంవత్సరాలపాటు ప్రజల కోసం కష్టపడి ప్రజల్లో అభిమానాన్ని పొంది ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టామని తెలిపారు. ఈనెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర




ప్రభుత్వం అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహించేందుకు చేపట్టిన చర్యలు నిజంగా ఎంతో అభినందనీ యమని విద్యార్థుల్లో చట్టసభల పట్ల వాటి పనితీరు పట్ల ప్రభుత్వ వ్యవస్థల పనితీరు పట్ల అవగాహన కల్పించే విధంగా ఇటు వంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వ కారణంగా ఉందని అన్నారు. అనంతరం ఉల్లాస్ ట్రస్ట్ ద్వారా ఎంపికైన విద్యలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శాసనసభ్యులు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు జయరాజ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు సంతోషంగా ఉండాలి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రతి రైతు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారురైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు తో కలిసి మంగళవారం కొవ్వూరు మండలం నందమూరు మరియు కొవ్వూరు మేరకు వీధి నందు ఇంటింటికి సీఎం సందేశ కరపత్రం రైతులకు అందజేసి రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా అమౌంట్ జమ అయిందా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సకలములో అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు సబ్సిడీపై బిందు సేద్యం, యంత్ర పరికరాలు, ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటలు సాగు గురించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు 24 గంటల్లో రైతులకు నగదు జమ అవుతుందా అని, అలాగే 80% సబ్సిడీ పై డ్రోన్, ప్రతి రైతులకు అందుతుందా లేదా డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, పాడి రైతులకు అండగా చేస్తున్న పథకాలు గురించి రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు రైతులకు తగు సూచనలు అందించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్ని అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ,మద్దిపట్ల శివ రామకృష్ణ తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్య దేవర రంజిత్ కుమార్ తెలుగుదేశం పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు బేతినా నారాయణ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనమాక జయరాజ్ మండల వ్యవసాయ అధికారి ఎం గంగాధర్ కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.



# భాషా శాస్త్రవేత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సాహిత్య సేవ

ప్రకాశం నుంచి ఫిలడెల్ఫియా వరకు ప్రస్థానం ఇరవయ్యవ శతాబ్దపు భాషాశాస్త్ర కోవిదులలో ఎన్నదగ్గ వ్యక్తి.భాషా శాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, అధ్యాపనం చేయగల సత్తా నిరూపించుకున్న పండితుడు భద్రిరాజు కృష్ణమూర్తి.ద్రావిడ భాషాశాస్త్రవిజ్ఞానిగా ఈయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు.గత శతాబ్దంలో ఆధునిక శాస్త్ర పద్ధతులలో ద్రావిడభాషా పరిశోధనను జరిపి ద్రావిడభాషాధ్యయన రంగానికి శాస్త్రీయతను కూర్చి స్థిరమైన పునాది ఏర్పరచిన వారిలో ముఖ్యులు.ఈయన 2003లో రచించిన ద్రవిడియన్ లాంగ్వేజెస్ పుస్తకం గత రెండు శతాబ్దాల్లో ద్రావిడ భాషాధ్యయనంలో సాధించిన అభివృద్ధిని సాధికారకంగా చర్చించి నేటి తరం ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల పాలిటి ప్రమాణ గ్రంథంగా నిలిచిందని చెప్పవచ్చు. ద్రావిడ భాషా తత్వాన్ని గురించి,తెలుగు ధాతువుల ప్రాతిపదిక స్వరూప స్వభావాల గురించి,తెలుగు భాష నవీకరణ గురించి ఎన్నెన్నో పరిశోధనా గ్రంధాలు, వ్యాసాలు రచించాడు.నేటి భారతీయ భాషాశాస్త్రవేత్తల్లో,మౌలిక భాషా పరిశోధకుల్లో,ఆధునిక నిఘంటు నిర్మాతల్లో అగ్రగణ్యులయి ప్రపంచప్రఖ్యాతి పొందిన ఒకే ఒక్కరు భద్రిరాజు కృష్ణమూర్తిగారు.గిడుగు గురజాడల వారసులుగా వ్యావహారిక భాషోద్యమ లక్ష్యాన్ని,సర్వోన్నత విద్యాస్థాయివరకు విస్తరింపజేసి కృతకృత్యులయి తెలుగు భాష సమగ్రాభివృద్ధికి బహు విధాలుగా కృషి చేసారు. తెలుగు మధ్య ద్రావిడ కుటుంబ భాష అని నిరూపించిన భద్రిరాజు.భాషాశాస్త్ర పరిశోధనల్లో మకుటం లేని మహారాజు.తెలుగులో వృత్తి మాండలికాలే తప్ప కుల మాండలికాలు లేవని రుజువుచేసిన ఘనతా ఆయనదే.వ్యవసాయ,చేనేత వృత్తి మాండలిక పదకోశాలూ భద్రిరాజు సంపాదకత్వంలోనే రూపుదిద్దుకున్నాయి.

**బాల్యం ఉద్యోగం**

కృష్ణమూర్తిగారు 1928 జూన్ 19వ తేదీన ఒంగోలులో జన్మించారు.తల్లి భారతమ్మ,తండ్రి సుబ్రహ్మణ్యం,భార్య శ్యామల. భద్రిరాజు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తెలుగులో బి.ఏ.(ఆనర్స్) తో పట్టభద్రులై అక్కడే అధ్యాపకులుగా నియుక్తులయ్యారు.ఆ తరువాత అమెరికా వెళ్ళి యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో భాషాశాస్త్రంలో స్నాతకోత్తర స్థాయి పట్టా పొంది (1955), తెలుగు క్రియా ప్రాతిపదికల మీద పరిశోధన చేసి పిహెచ్.డి. డిగ్రీ అందుకున్నారు (1957). తిరిగి వచ్చిన తరువాత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రీడర్గా పని చేసిన మీదట ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర స్థాపకాచార్యులుగా ప్రవేశించారు (1962).ఆనాడే వారు దానికి గట్టి పునాది వేసి ఉన్నత భాషా శాస్త్ర అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఫేకల్టి ఆఫ్ ఆర్ట్స్ డీన్గా (1973-76), యూనివెర్సిటీ సిండికేట్ సభ్యులుగా (1971-75), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ దక్షిణప్రాంతీయ కేంద్ర గౌరవ సంచాలకులుగా (1978-1982) వారు వివిధ పదవులను సమర్థంగా నిర్వహించారు.హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరుగా ఏడేళ్ళు పని చేసి (1986-93) దాని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారు.అటు మీదట అదే విశ్వవిద్యాలయంలో ఆరేళ్ళ పాటు గౌరవాచార్యులుగా ఉన్నారు.

**ఇతర దేశాలు ఆహ్వానాలు**

అనేక విదేశీయ విద్యాలయాలు,అమెరికా, జపాన్,జర్మనీ,రష్యా వంటి దేశాల్లోని సంస్థలూ భద్రిరాజు వారిని ఆచార్య పదవితో ఆహ్వానించాయి.వాటిలో స్టాన్ఫర్డ్లోని సెంటర్ ఫర్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ద బిహేవియరల్ సైన్సెస్, ప్రిన్స్టన్లోని ఇన్స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ, జర్మనీలోని (లీప్జిగ్) మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఇన్ ఇవల్యూషనరీ ఆంత్రొపాలజీ ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి. వీటికి తోడు కృష్ణమూర్తిగారి విశిష్టతను సూచించే విధంగా అనేక పదవీ గౌరవాలు వారికి దక్కాయి.లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ ఇండియాకు,ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్కు అధ్యక్ష పదవులు,లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ అమెరికా వరిష్ఠ గౌరవ సభ్యత్వం,ఢిల్లీలోని సాహిత్య అకాడమి కార్యనిర్వాహక వర్గ సభ్యత్వం, తరువాత సదస్యత (ఫెల్లోషిప్) మాత్రమే కాక యునైటెడ్ కింగ్డంలోని రాయల్ సొసైటీ ఆఫ్ ఎడింబర్ వరిష్ఠ విశిష్ట సభ్యత్వం కూడా ఈ సందర్భంలో చెప్పుకోదగ్గది. 2004లో మొత్తం భారతీయుల్లో ఈ గౌరవాన్ని పొందినవారు భద్రిరాజు కృష్ణమూర్తిగారొక్కరే.సాధారణంగా అమెరికాలో పీహెచ్డీకి నాలుగేళ్లు పడుతుంది. కృష్ణమూర్తి మాత్రం రెండేళ్లలోనే పరిశోధన పూర్తిచేశారు. 1957లో డాక్టరేటు పట్టా అందుకున్నారు.ఈ సిద్ధాంత పత్రంలోనే తెలుగు మధ్య ద్రావిడ భాష అని శాస్త్రీయంగా రుజువు చేశారు.

**గౌరవాలు**

కొత్త ఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసర్చ్లో తెలుగు అకాడమి (హైదరాబాదు),సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారన్ లాంగ్వేజస్ (హైదరాబాదు) వంటి సంస్థల పాలక మండళ్ళలో అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్ (కొత్త ఢిల్లీ) తాలూకు ఇండియన్ అడ్వైజరీ కమిటీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (హైదరాబాదు) భారత ప్రభుత్వపు ప్రణాళికా సంఘంలోని వర్కింగ్ గ్రూప్ ఆఫ్ లాంగ్వేజస్ లోను వీరు సభ్యులు.తెలుగు ధ్వనుల ఉచ్చారణ గురించి ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టూట్లో వీరు చేసిన కృషి విశిష్టమయినది.భారత కేంద్ర సాహిత్య అకాడెమీ నిర్వాహక సభ్యుడుగా కూడా కొంతకాలం పనిచేసాడు.దేశవిదేశాల్లోని అనేక ఉన్నత విద్వత్ సంస్థల నుండి ఇంత గుర్తింపూ ఇన్ని గౌరవాలూ పొందిన వారు కోట్ల మందికి ఒక్కరుండటం అరుదు! అంతటి మాన్యత నందిన కృష్ణమూర్తిగారి మహత్తర కృషి వారు రచించిన వివిధ గ్రంథాల్లో పరిశోధనా వ్యాసాల్లో ప్రస్ఫుటమవుతుంది.

**ఆరు దశాబ్దాల కృషి**

భద్రిరాజు కృష్ణమూర్తిగారు దాదాపు ఆరు దశాబ్దాల నుంచి నిర్విరామంగా చేస్తూ వచ్చిన అసదృశమయిన కృషిలో వారి ఘనతను నిరూపించే విశిష్టతలు అనేకం దీపిస్తాయి. భారతదేశం మొత్తం మీద తొలిసారిగా విదేశాల్లో భాషాశాస్త్రాధ్యయనం చేసి పరిశోధన కావించారు భద్రిరాజు కృష్ణమూర్తి. భాషాశాస్త్ర సిద్ధాంతాల అనువర్తనం గాని,వివిధ కోణాల్లో భాషాధ్యయనం గాని, భారతీయ భాషల్లో మరో భాషలోనూ జరగనంత కృషి తెలుగు జరగడానికి ప్రధాన కారకులు వీరే.దక్షిణాసియా భాషల్లో ఆధునిక భాషా శాస్త్ర పద్ధతిలో వృత్తిపదకోశాల నిర్మాణం తొలిసారిగా తెలుగులోనే జరగడానికి కారకులు వీరు.తెలుగులోని ఆధునిక భాషా మండలాలను వర్గమాండలికాల స్వరూపాన్ని తొలిసారి శాస్త్రీయంగా నిరూపించినవారూ ప్రమాణ భాషా లక్షణాలనూ ప్రయోజనాలనూ నిర్దిష్టంగా నిర్వచించి స్పష్టపరిచిన వారు కృష్ణమూర్తిగారు.అన్ని స్థాయిల పాఠ్య పుస్తకాల్లోను వాడుక భాషను ప్రవేశపెట్టడానికి జరిగిన ప్రయత్నంలో సఫలత సాధించి సత్ఫలితాలు చూపించారు. విదేశీయులకు వివిధ భాషీయులకు ఇంగ్లీష్ ద్వారా తెలుగు బోధించడానికి సాధన సామగ్రిని తయారు చేశారు. తెలుగు,ఇంగ్లీష్ నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు. తెలుగు అకాడమి చేపట్టిన సామాజిక భాషా పరిశీలన పథకానికి స్వరూప స్వభావాలను,విధివిధానాలు నిర్ణయించారు.ఆధునికమైన తెలుగు భాషకు ఇంగ్లీషులో (గ్విన్ గారితో కలిసి) వ్యాకరణ గ్రంథం రచించారు.

భాషాయోజనావశ్యకతను, భాషాభివృద్ధి వ్యూహాలను విపులంగా చర్చించారు. తెలుగులోనూ ఇతర భారతీయ భాషల్లోను ప్రతికా భాషలో కనిపించే నూతన పద కల్పన విధానాలను పరిశీలించడానికి వీరు దేశంలో ప్రప్రథమంగా ఒక జాతీయ సదస్సు నిర్వహించి దాని ఫలితాలను పుస్తకరూపంలో ప్రచురించారు.దీని ప్రేరణవల్ల పత్రికాభాష ఒక ప్రత్యేక పరిశోధన రంగంగా దేశంలో విస్తరించింది.చదువురాని వయోజనులకు తెలుగు నేర్పడానికి తగిన పుస్తకాలను శాస్త్రీయంగా తయారు చేశారు.

**మాండలికాల సేకరణ**

అమెరికా నుంచి వచ్చాక, భాషాశాస్త్రంలో భద్రిరాజు పాండిత్యానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యత్వం లభించింది. సమకాలీన భాష మీద




ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

పరిశోధనలు చేయించటం, వాటి ఆధారంగా సమగ్ర తెలుగు కోశాన్ని నిర్మించటం లక్ష్యంగా వృత్తి పదకోశాల నిర్మాణానికి ఒక ప్రణాళిక తయారు చేయమని అకాడమీ ఆయనకు సూచించింది. దాంతో తెలుగునాట వాడుకలో ఉన్న వ్యవసాయ వృత్తి పదకోశం రూపకల్పనకు పూనుకున్నారు.ఈ కృషిలో చేకూరి రామారావు,లింగుట్ల కోనేటప్ప,తూమాటి దొణప్పల సహకారం తీసుకున్నారు. నాలుగేళ్లలో వ్యవసాయ వృత్తిపదకోశం పూర్తయింది. 600 పుటల ఈ గ్రంథం ఓ అపూర్వమైన ప్రయత్నమని అప్పట్లో ప్రశంసలు వచ్చాయి. అకాడమీ సభ్యుడుగా ఉన్నప్పుడే,అబ్బూరి రామకృష్ణారావు,దివాకర్ల వేంకటావధానితో కలిసి తిక్కన పదప్రయోగ కోశ రూపకల్పనలో పాలుపంచుకున్నారు కృష్ణమూర్తి.ఈ ప్రయత్నంలోనే తెలుగులో కుల మాండలికాలు లేవు, వృత్తి మాండలికాలు ఉన్నాయని నిరూపించారు. ఇదే సమయంలో కొండదొరల భాష మీద పరిశోధన చేసి, "కొండ ఆర్ కుబి ఎ ద్రవిడియన్ లాంగ్వేజ్" ను ప్రచురించారు.

**రచనలు...**

భద్రిరాజు వారు తెలుగులోను, ఇంగ్లిషులోను ప్రచురించినవి 25 గ్రంథాలూ నూటికి పైగా పరిశోధన వ్యాసాలు ఉన్నాయి.కృష్ణమూర్తిగారు తెలుగులో ప్రచురించిన పలు గ్రంథాల్లో సంపాదకత్వం వహించారు.వివిధ పత్రికలకు ఆంగ్లం,తెలుగు భాషల్లో వ్యాసాలు కూడా రాశారు.

26 ద్రావిడ భాషల విజ్ఞాన సర్వస్వం.ఇక "భాష, సమాజం,సంస్కృతి" ఏమో భాషపట్ల కనీస అవగాహన ఉన్నవాళ్లకైనా భాషాశాస్త్రం గురించి అర్థమయ్యేలా రాసిన పుస్తకం.

**భాషాశాస్త్రానికి చిరునామా**

పద్యంతో సాహితీ ప్రస్థానం ప్రారంభించిన భద్రిరాజు కృష్ణమూర్తి పేరు భాషాశాస్త్రానికి చిరునామాగా నిలిచిపోయింది.అమెరికా, ఇంగ్లాండు,రష్యా,ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో వివిధ భాషాశాస్త్ర సదస్సుల్లో పాల్గొన్న ఆయన తెలుగుభాషను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి సిఐటియు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరుకార్మికులకు,ఉద్యోగులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి..సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం. సుందర్ బాబు డిమాండ్. చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని మంగళవారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆ కాపీలను దగ్ధం చేయడం జరిగింది....ఈ సందర్భంగా ఎం.సుందర్ బాబు మాట్లాడుతూఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ ఎంప్లారుమెంట్" నిబంధనలతో తక్కువ కాల వ్యవధికి కార్మికులను నియమించడం సులభమవుతుందని నెలల కొద్దీ పని చేసి, పింఛను, గ్రాట్యుటీ, ప్రమోషన్ అవకాశాలు లభించవుఅని. కార్మికులు ఎప్పటికీ ఔట్సోర్సింగ్లోనే ఉండిపోతారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారుఅసంఘటిత రంగ కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు హరించబడతాయిని యావత్ కార్మిక వర్గం చట్టాలు వ్యతిరేకంగా సమరశీలంగా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కళ్యాణ రాజేష్ వడ్డాది శ్యామ్ పూజారి వాసు కారంకి దుర్గాప్రసాద్ మీసాల శంకర జ్యోతి మీసాల వరలక్ష్మి అల్లం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

